ఆంధ్రభూమి

15-1-1962 ఆదివారం

వివిధ వ్యాసావళి

సాహితీశస్త్రంతో దురాచారాలపై పోరుసల్పిన వీరేశలింగం

పాశ్చాత్య ప్రాచ్యాత్య ప్రభావములను సమన్వయించుకొని, మనలో ఒక నూతన వ్యక్తి వెలిగించిన వారు వీరేశలింగ పంతులుగారే. ఈయన నిజముగా యుగ పురుషుడే నవల: నాటకము, కథ జీవిత చరిత్ర, వ్యాసము, ఉపన్యాసము, ఆత్మచరిత్ర దేశచరిత్ర శరీరశాస్త్రము అర్థశాస్త్రము మొదలైనవన్ని రచించారు. ఆంగ్లములోనుండిన హాస్యకావ్యములు, శవులజీవితములు నీతికథలు నాటకములు మొదలయిన వన్నింటిని తెలుగులోనికి పరివర్తనచేసి కొన్ని అనువాదముగానూ మరికొన్ని స్వతంత్ర కల్పనలతోను రచించి ఇతరులకు మార్గము పెట్టి చూపించిరి. నవల జీవిత చరిత్ర ప్రహసనము గల్పిత మొదల అంశముల రచనలు మార్గదర్శకులు వీరే.

ఆధునిక వాఙ్మయములో అత్యంతాదర పాత్రమైన నవల ఉత్తమ రచనగా పరిగణించినది వీరేశలింగముగారే. 1872 లో వీరు వ్రాసిన రాజశేఖర చరిత్రము తొలి నవల యనవచ్చును. ఇం

> ఈ నెల 15, 16 తేదీలలోరాష్ట్రవ్యాప్తంగా స్వర్గీయ వీరేశలింగంగారి 114 జయంతి ఉత్సవాలు భారీ ఎత్తున జరుగనున్నవి.

దలి ఇతివృత్తమునకును, గోల్డుస్మిత రచించిన వికార్ ఆఫ్ వేక్ ఫీల్డు అను గ్రంథమునకును స్వల్పమైన పోలిక యున్నను, ఆ నాటి ఆంధ్రసమాజిక జీవనమును ఆత్మటి మూర్ఖ విశ్వాసములను ఆచార వ్యవహారములను చిత్రించుటలోనిది స్వతంత్ర రచనయే యనవచ్చును అంజనము వేయుట, పాతుగుర్రి పూజ జేయుటఇట్టివి తెలుగు ఆచారములే. అందు కేరీనిని రాబర్ట్ అనునతడు ఆంగ్ల భాషలోనికి అనువాదము చేసెను 1887 అనాటి లండన్ టైమ్సు పత్రిక దీనిని మిక్కిలి మెచ్చుకొనెను. ఆధునికాంధ్ర సాహిత్య విధాతయనిపిలువదగిన వీరేశలింగ కవి మిగిలిన సాహిత్య రూపములకు మేలుబంతుగను రచించినట్లే నవలకు మేలుబంతి యనదగిన రాజశేఖర చరిత్ర రచించెను. ఆ కాలములో నవలగా రచించిన కథల చివర చరిత్రి యనుట దక్షిణాధి భాషలన్నింటిలోను కలసంప్రదాయము పంతులుగారు సత్యరాజా-అపూర్వ దేశయాత్రలుఅను మరొకనవల వ్రాసినారు ఇదిస్విఫ్ట్ అను ప్రసిద్ధాంగ్ల హాస్య రచయిత వ్రాసిన గలివర్స్ ట్రావెల్స్ అనుగ్రంథమును పోలియుండును. దీనిని వ్రాయుటలో నైపుణ్యము (హాస్యము) కావ్యములకు ఒక పడిపెట్టి చూపినారు. ఇందు ఆడుమళయాళము మొదలగు దేశములు వంటివి వర్ణించి, వాని ఆచార వ్యవహారమును వివరించు వైఖరిని మన సాంఘిక దురాచారములను సున్నితముగా అధిక్షేపించి ఒక చక్కని హాస్యమును సృష్టి చేసినారు తాను తొలినవల రచించినట్లు పంతులుగారు స్వయముగా స్వీయచరిత్రలో చెప్పుకొన్నను ఒకటి రెండు నవలని కొందరు విమర్శకులనుచున్నారు. తొలి నవల గూర్చి వాద ప్రతివాదములలో కొక్కొండ వేంకటరత్నముగారు 1884 లో రచించిన మహాశ్వేత తొలి నవలయని కొందరియభిప్రాయము ఇది నవల యనుటకంటె కాదంబరికి స్వేచ్ఛానువాదమనుట యొప్పు 1872 లో నరహరశెట్టి గోపాల కృష్ణశెట్టి గారు వ్రాసిన శ్రీ రంగరాజ చరిత్ర తొలి తెలుగు నవలయని మరికొందరి యభిప్రాయము దానిని పరిశీలించిన అదొక పురాతన కథా సంవిధానములో కూర్చిన సమకాలీన జీవిత చరిత్ర యనదగును నవలకాదు.

కందుకూరి వీరేశలింగము పంతులుగారు తొలి నవల వ్రాయుటయేగాక ఇంకను అట్టి నవలలు అనేకము తెలుగులో వచ్చుటకు దోహదము చేసినారు.

19 వ శతాబ్ది చివరిపాదములో తెలుగు దేశంమీద విస్తరిల్లిన భావోదయంతో మొదటిదశకు చెందిన పాశ్చాత్య వాఙ్మయ ప్రభావముమీరిపై చక్కగా పనిచేసినది. ఆంగ్లమునుండి నాటకములు నవలలు చరిత్రలు మొదలయినవి అనువాదముచేసి నూతన సాహిత్య ప్రక్రియలను తెలుగు వాఙ్మయములో వీరేశలింగం పంతులు ప్రవేశ పెట్టెను. అదే సమయమున ఈ యుగపురప్రసాదములయిన ముద్రణాలయములను పత్రికా ప్రచురణమును ఈయన పూర్తిగా వినియోగించుకొనెను ముందుఆంగ్ల సాహిత్యము నుండి అనువాదములను ప్రకటించారు, ఈయన అనేక మహా గ్రంథములను రచించి తెలుగు భాషకు అపార సేవ గావించెను. ఈయన రచనలన్నియును 19వ శతాబ్దిలో (1860-1960) వచ్చినవే ఈయన సంస్కృతములో మహా పండితుడమటకు వీలులేదు ఆంగ్లములో గొప్పవాడనుటకు వీలులేదు. కాని గొప్పద్రష్ట సంఘ సంస్కర్తయుగకర్త తాను నమ్మిన విషయాలను శక్తిమంతముగా ప్రచారముచెసిన ఉద్యమనాయకుడు అందుచేతనె అన్ని గ్రంథములను రచించ గల్గెను. అంత గొప్ప

> రచన
>
> "శ్రీ వాత్సవ"

సేవ చేయగల్గెను. ఆయన స్వప్రతిభపని సాహిత్యరంగము లేదు. ఆయన పట్టినది బంగారము చేయగల్గిన పరశువేది అది ప్రవహించినము కానిండు నాటకము నవలకానిండు కానిండు. కవిచరిత్ర కానిండు ఏది వ్రాసినను ఆనాటి పాఠకులు శ్రద్ధాభక్తులతో చదివినారు. నాటకములు నవీనములైనను ప్రాచీనములైనవారి రచనలో ఒక సౌలభ్యమును చేకూరుచుకొన్నది. ఆయన మొదలుపెట్టిన గ్రాంథిక రచన తెలుగు సాహిత్యములో లేదని వచ్చును. స్వీయ చరిత్రలో నావిషయమునే తెలుపుకొనెను.

తెనుగులో వచన ప్రబంధము నేనే చేసితిని. మొదటి నాటకము నేనే తెల్పగించితిని. మొదటి ప్రకృతి శాస్త్రము నేనే రచించితిని మొదటి ప్రహసనము నేనే రచించితిని స్త్రీలకై మొదటి వచన పుస్తకము నేనే కావించితిని. ఆ కాలము వీరేశ లింగదములను తెలిగించిరి. షేక్స్పియరు రచించిన వెనిసీసు దెళపు వర్తకుడు, కామెడీ ఆఫ్ ఎర్రర్సు దమత్కార రత్నావళి షేడిదన్ రాగమంజరి, రైవల్సు-కళ్యాణకల్పవల్లి ముఖ్యమైనవి. వీరి,

(మిగతా 4వ పేజీలో)

భారత విద్యా విధానంలో నూతనాధ్యాయం

యువజనులకు నగరాలలోకన్న పలెలలోనే ఇతోధికంగా ఆసక్తిని కలిగించి సాంస్కృతి కార్య కలాపాలను కల్పించి, చౌరవతో కృషి చేసేందుకు తగిన అవకాశాలను కల్పించాలని సిరి సంపదలకు ఆలవాలం చేయలనే స్పష్టమైన లక్ష్యంతో గ్రామీణ సంసలు ఆవిర్భవించాయి

వినూత్నమైన ఈ ప్రయోగాత్మక కార్యక్రమాన్ని 1955లో దేశంలోని వివిధ ప్రాంతాలలో 10 గ్రామీణ సంస్థలను నెలకొల్పటంతో ప్రారంభమైనది ఆ సంస్థలు [రూరల్ ఇన్‌స్టిట్యూట్స్] నిర్ణీత కార్యక్రమాలతో ఒక సంవత్సరం తర్వాత కార్య కలాపాలను ఆరంభి చాయి. ప్రథమ దశలోనే ఈ కార్యక్రమ ప్రయోజనం సువిదితం కావటంతో 1960లో పంజాబ్‌లోను, 1961 లో మైసూరు మహారాష్ట్రాలలో మరి మూడు అటువంటి సంస్థలను నెలకొల్పట జరిగింది

ఈ సంస్థలలో శిక్షణ పొంది డిప్లామాలను పైకొన్న వారికి గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగాలు లభ్యం కావటం వాటి విజయానికి తార్కాణం. ద్వితీయ ప్రణాళికాంతానికి ఈ గ్రామీణ శిక్షణ సంస్థలలో 2300 మందికి పై ప్రవేశం లభించే స్థాయికి వచ్చింది ఏటా 500 మంది శిక్షణ పూర్తి చేసి డిప్లామాలను పొందుతున్నారు

ఈ సంస్థలలో పరిసరాలు, పనివంటి సులభ సాధ్యమైన వృత్తులలో సాంకేతిక శిక్షణ ఇవ్వటానికి తగిన ప్రాధాన్యత లభిస్తున్నది

గ్రామీణ సంస్థలో శిక్షణ పొందే విద్యార్థినులు పొలంలో పనిచేస్తున్న దృశ్యం.

గ్రామీణ సంస్థ చెందిన ఒక విద్యార్థిని పొలంపై పౌనికి విద్యా తరగతిని నిర్వహిస్తున్న దృశ్యం.

గ్రామీణ సంస్థలో శిక్షణ పొందే ఒక విద్యార్థి పత్రంగం కార్యాలాలో పనిచేస్తున్న దృశ్యం.

కన్యాకుమారి అగ్రం వద్ద సూర్యాస్తమయం

మూడు సముద్రాలకు సంగమస్థానమై కన్యాకుమారి అగ్రంవద్ద సూర్యాస్తమయ దృశ్యం

మద్రాసులో అమెరికన్ కళాప్రదర్శనం

ఆధునిక అమెరికన్ కళను పరిచయం చేసే చిత్రలేఖనాల, రేఖాచిత్రాల శిల్పకళా ఖండాల ప్రదర్శనం ఒకటి మద్రాసులోని ప్రభుత్వ మ్యూజియమ్ సెంటినరీహాలులో ఏప్రిల్ 15 అదివారం నాడు ప్రారంభ మవుతుంది.

అమెరికా సమాచార కార్యాలయం ఏర్పాటు చేస్తున్న ఈ ఆధునిక కళాప్రదర్శంలో ముగ్గురి అమెరికన్ కళాకారులు-ఫ్రాన్సిస్ మెనషార్, జీనాడెల్ బీర్స్‌మెక్ ఎం. గ్రిస్ రచించినవి- 33 కళాఖండాలు ఉంటవి. ఈ ముగ్గురికీ ఇండియాలో చాలా మంచి సంబంధాలున్నవి.

శనివారం (ఏప్రిల్ 14) నాడు యు ఎస్. ఐ. ఎస్ వారు ఏర్పాటు చేసే ప్రత్యేక ఫుర్యూలో శిల్పిమెక్ ఎం. గ్రిస్ సతి సాయంత్రం 5 గంటలకి ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఇందులో ఫ్రాన్సెస్ మెనాషర్ రచించిన 14 తైలవర్ణ చిత్రాలు ఉన్నవి. అమెరికన్ కళా రంగంలో ఈమెకు చాలా మంచి పేరు ఉన్నది ఈ 14 కళాఖండాలను ఇటీవల వాటి వరకే ఏర్పాటు చేసిన ప్రదర్శనంలో న్యూఢిల్లీ, కలకత్తా, నగరాలలో చూపారు.

ఫ్రాన్సెస్ మెనాషర్‌ని "బాగల్ ఛాయలు గల ఎక్స్‌ప్రెషనిజమ్ నుంచి రవాలట్, డ్యూ బూఫెలను బోల్డ్ పెచ్చుగా దిద్దిన ఉపరితల చిత్రాల, సంప్రదాయానికి" మారిన కళాకారిణి అనీ, వాస్తవిక వాదకవివలె "దృశ్య బింబానికి చిత్రలేఖన సాంద్రతకి మధ్య లేదా తెలియకుండా చేసే" కళాకారిణి అనీ "ఎప్పుడూ మృత్యువు విజ్ఞానాల విషయమే తరిచి చూచే హ్యూమనిస్టు" అనీ ఇట్లా పలువురు పలువిధాల వర్ణించారు.

మద్రాసు ప్రదర్శనంలో "ఉయ్యాల మీద మనిషి" "ఒక ప్రవక్త శిరము," "ప్రవక్త" "పూర్వకులు" "మహాశిరువు" ,"గుడ్ల గూబ," "క్రీస్తుసిలువ" "త్రిఫిగర్స్" "క్రీస్తు సిలువ-2" "కూర్పు" "బలసిన గుడ్ల గూబ", "ఏకాకి" "పీకటి కేంద్రం" "తప్పిపోయిన పిల్లవాడు" అనే చిత్రాలు ఆమెరచించినవి ఉన్నవి.

ప్రాన్సెస్ మెనాషర్ 1914 లో బూక్లిన్‌లో జన్మించింది. ఆమె 33 వ ఏటనే (అప్పటి పేరు ఫ్రాన్సెస్ కాస్) అచ్చగా ఆమెచిత్రాలతో ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. 1959 లో న్యూయార్కు యూదుమ్యూజియంలో ఈమె 14 ఏళ్ళ కళాఖాండాలు ప్రదర్శనాన్ని ఏర్పాటు చేసింది. ఈమెచిత్రలేఖనాలు అమెరికా అంతటా, ముఖ్యంగా న్యూయార్కు నగరంలోని ఆధునిక కళామ్యుజియంలోనూ, న్యూయార్కు యూదుమ్యూజియంలోనూ, మరి అనేక ప్రయివేటు కళాసేకరణా ఖిలాపకుల ఇళ్లలోనూ ఈమె చిత్రాలు విరివిగా ఉన్నవి 1969 నవంబరులో న్యూయార్కు నగరంలో గ్యాలరీమేయర్ లోనూ 1961 డిసెంబరులో కుమార్ గ్యాలరీ [న్యూఢిల్లీ] లోనూ 1962 జనవరిలో కలకత్తాలోని కుమార్ గ్యాలరీ లోనూ ఈ చిత్రాల ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది

మద్రాసు ప్రదర్శనంలో జీనాడెల్ బియర్స్ రచించిన 10 రేఖా చిత్రాలు కూడా ఉంటవి. ఈమె ఇండియాలో తన భర్తతో పాటు వచ్చి ఉన్నప్పుడు వీటిని వ్రాసింది ఈమె భర్త డాక్టర్ జార్జి డి. బియర్స్ ఉస్మానియా యూనివర్సిటీలో గత సంవత్సరం ఫుల్ బ్రైట్ లెక్చరర్ గా పనిచేశారు.

ఈమె మిజారీ రాష్ట్రానికి వాసి అక్కడి వాషింగ్టన్ యూనివర్సిటి పట్టభద్రురాలు. 1954 లోన్యూ మెక్సికోలోని హైలిడ్సు యూనివర్సిటి నుంచి కవాలోధనలో ఎం. ఏ. డిగ్రీ సంపాదించింది అప్పటినుంచి ఆమె చిత్రలేఖనం, రేఖా చిత్రాలు శిల్పం, ప్రింటులలో తయారీ, కళా శోధనలలో చురుగ్గా పాల్గొంటున్నది.

విదేశాలలో తన చిత్రాలను ప్రదర్శించి రెండు ప్రిక్స్ డి. పారిక్ బహుమానాలు పొందింది. 15- ఏకవ్యక్తి చిత్రాల ప్రదర్శన అనార్గులు. ఇంకా అనేక పెద్ద జాతీయ బహుమానాలు కూడా ఆమె గడించుకొన్నది. ఈ నాడు ఆమె కళా ఖండాలు అమెరికాలో లెక్కలేనన్ని ప్రముఖ మ్యూజియాలలో యూనివర్సిటీలలో తదితర ప్రయివేటు సేకరణలలో ఉన్నవి ఈ సంవత్సరారంభంలో ఈమె చిత్రాల ప్రదర్శనలు బొంబాయిలోని బులాభాయ్ స్మారక సంస్థలోనూ హైదరాబాద్ లోని అజంతా ఎపిలియన్‌లోనూ జరిగినవి.

మద్రాసు ప్రదర్శనంలో ఈమె రచించిన తాళ ఆమ్రతరులు, పొన్నులమ్మకం, కాశ్మీర ప్రవాహ స్మృతులు, కలువలమ్మకం, వారజాని, అరటిచెట్టు పొడ్డుపక్కన, దేశపటాలతో ను పిల్ల ఉరేగింపు చిత్రాలు ఉన్నవి.

మద్రాసు ప్రదర్శనంలోని మూడో కళా కారుడు శిల్పిమెక్ యం గ్రిస్. ఈయన తయారు చేసిన ప్రధాని నెహ్రూ ప్రతిమకి ఇండియాలో మంచి పేరు వచ్చింది.

వ్యాయామ, శిల్పకళలో చేయి తిరిగిన శ్రీ గ్రిస్ చాలరోజులుగా మద్రాసులో ఉంటున్నారు. ఇండియన్ వై. ఎం. సి. ఏ ల మండలికి వ్యాయామ విద్యాసలహాదారుగా ఈయన పనిచేస్తున్నారు. సైనాసేట వ్యాయామ కళాశాలతో కూడా వీరికి సంబంధం ఉన్నది

శ్రీ గ్రిస్ కెంటకీలో 1908లో జన్మించారు. 1929 లో మేసచుసెట్సులోని స్ప్రింగ్ ఫీల్డు కాలేజీలో ఆనర్సు డిగ్రీ తీసుకున్నారు. 1931లో ఎం.ఇ.డి డిగ్రీక్ స్టేట్ కాలేజి ఆరోగ్య, వ్యాయామ విద్య, విశోధ క్రీడల శాఖ డైరక్టరుగా పనిచేస్తున్నారు.

ప్రొఫెసర్ గ్రిస్ 1951 నుంచి శిల్ప కళలో కృషి చేస్తున్నారు. ప్రధాని ప్రతిమలు రెండూ, ఇంకా అనేకం ఇటువంటివి తయారు చేశారు. ప్రధాని ప్రతిమమలో ఒకటి వాస్తవిక రూపంలో మరొకటి ఇంప్రెషనిస్టు ధోరణి లో తయారు చేశారు. ఇందులో రెండవ ప్రతిమను 2958 లో అప్పటి రాయబారు ఎల్సువర్త్ బంకర్ ప్రధాని నెహ్రూకి బహూకరించారు. ఇది ఇప్పుడు ఢిల్లీ నేషనల్ ఆర్టు మ్యూజియంలో ఉన్నది. దీని ప్రతి రూపం ఒకటి సీనేటర్ ఫుల్ బ్రైట్ కార్యాలయంలో ఉన్నది.

మద్రాసు మ్యూజియంలో ఈయన తయారు చేసిన 9 శిల్పకళా ఖంటాలు ఉన్నవి. ప్రధాని ప్రతిమలు రెండు, నిల్వియా, సిగెడ్ జాకీ, కంపాషన్, బాడ్, మెరియన్ డిక్, మెర్రియా ఉన్నవి.

ఈ ప్రదర్శనం ఏప్రిల్ 22 దాకా ఉంటుంది.

"అప్పారావీయం"

ప్రొద్దుటే నేను లేచేసరికి మా రూమ్ మేట్ శంకరం యెవరితోనో పూరు పూర్తిగా తెల్లవారక ముందే హైదరాబాదీయ ఉరుదూ భాషలో తగాదాపడుతున్నాడు. నేను "శంకరం" అని పిలచాను. శంకరం యసరుసలాడుతు లోనికివచ్చి "ఏమిట్రాయిదీ? మరెవడూ దొరకనట్టు ఆ సాహేబు దగ్గరే అప్పెం ధుకు తేవాలి? వాడిప్పుడు యముడిలా వీధిలో ఫీమ్మించుకూర్చువ్నాడు. నిన్ను చూడనిదే వెళ్లడట ఏం చేస్తావో చెప్పుకోవాడికి" అన్నాడు.

బయటికి వెళ్లాను. వీధిలో అచ్చం కాబూలేవాలాలాటి సాహేబు నిలబడున్నాడు చేతిలో లాఠీని విలాసంగా వూపుతూ, "క్యా సాహేబ్‌జీ?" అన్నాను నేను. "అయిదు రూపాయలుంటే అప్పివ్వరా" సుపరిచితమైన కంఠం వచ్చి అచ్చ (జాను) తెనుగులో అడిగింది. ఆ సాహేబుగారి గుబురు గడ్డం, దుబ్బు మీసాలూ, పాగా, నల్ల కళ్ళద్దాలూ వొక్కొక్కటె అదృశ్యమై పోయాయి. వీధి భాగవతంలో తంతంగా ముగిసిన తరువాత తెర వెనుక నుండి అవతరించే నత్యభామలా పాటక్రింద దాగొనిఉన్న అప్పారావు ముఖారవిందం మందహాస భాసురమై దర్శన మిచ్చింది.

ఇకవీడు అప్పిమ్మని అడుగుతాడు కాబోలురా భగవంతుడా అని నేను దిగులుపడడం ప్రారంభించాను "బ్రదర్" అంటూనాదీవాచకం పనికి ప్రారంభించాడు. అప్పారావు యెక్కడ సంభాషణ ప్రారంభించినా అది చివరికి అప్పుదగ్గరే తగుతుందనేది అనుభవమైన విషయమే. భూమి గుండ్రంగా వుందనడానికి అప్పారావు ఒక ప్రత్యక్షనిదర్శనం. "బ్రదర్ ఏవిటిచెయ్యమంటావ్ చెప్పు. అప్పులవారిబాధ మరీ యెక్కువై పోవడం మూలంగా యిలా రాత్రింబగళ్లు వగటివేషం వేసుకొని తిరగవలసిన గతివట్టిందినాకు. వెధవలు....నువ్వు కాదులే. మిగతావారు....ఎంత తప్పించుకొని తిరుగుతున్నా వేటకుక్కల్లా పసిగట్టి వెంటబడుతున్నారు. అన్యథా శరణంనాస్తి అని యీ పకానువేషాన్ని ఆశ్రయించాల్సివచ్చింది. నాకర్మయిలా కాలితగలడింది. వెధవది. చివరికివాళ తగలేయడానికొక బీడీముక్కకూడా అప్పుదొరికి చావలేదంటే నమ్ము. రాత్రి నించి కాలికి బలపాలు కట్టుకతిరుగుతున్నాను. (ఇది వచ్చికోత. నమ్మకండి వాడిప్పుడు తొడుక్కొనివున్న సరికొత్త బూట్లు నావే. వారంరోజులక్రితం పారపాట్లో అలవాటు ప్రకారం తొడుక్కుపోయి వాపసివ్వడం మానేసాడు) ఏంచెప్పమన్నావు నాబాధ. అనుభవించిన వాడిగ్గానీ అర్థంకాదు. అది సరేగానీ ప్రస్తుతం అర్జంటుగా పదిరూపాయలు అప్పియ్యి. వట్టినే వద్దులే ఇది కాకట్టు పెటుకో అని జేబులు వెతుక్కోవడం ప్రారంభించాడు. నేను వీడిదగ్గర పదిరూపాయలు విలువచేసే వస్తువుకూడా వుందా అని ఆత్రుతగా చూస్తున్నాను నన్నింత సస్పెన్సులో పెట్టి చివరికి వాడు బయటికి తీసినది ఆరంగుళాల కాయితం ముక్క. "ఇదేమిటా" అన్నాను. "చదువు" అన్నాడు ముక్తసరిగా.

అప్పారావీయ నవరత్నాలు అనే శీర్షిక క్రింద తొమ్మిది పద్యాలున్నాయి.

అప్పిచ్చి అడుగకుండువాడు అదు
నివ్వని హోటలు సైడు
అద్దెపొమ్ము తెమ్మని ఘట్టుననే అదు
గని యింటి యజమానుడు
ఆఫీసరు యేరోజున యెంతలేటైన
కోపించని వాడు
అమర కున్నట్టి చొరవ చేయకు
సుమతీ;
ఎట్సెట్రా (వగైరా) మరో
యెనిమిదీ!

అప్పారావు వ్రాస్తున్న అప్పారావీయ అప్పులక వీయం(కావ్యం అన్నా వరవా లేదుట) లో ఋణ సంగ్రహణ ఆధ్యాయంలో చారుణంగా ఋణాలు చేయడం గూర్చి ఉచాహరణలు కూర్చినపుడు. యితరులు తనను నిందిస్తూ, స్తుతిస్తూ అనే మాటలని మున్నుడిగా వ్రాసారుట. నిజం చెప్పాలంటే అప్పారావు పదిసంవత్సరాలుగా

> రచన:
>
> ఎస్.వి. సత్యనారాయణ మూర్తి

ఋణశాస్త్రంలో ప్రత్యక్ష ప్రయోగాలతో నిరంతరంగా రీసెర్చి సాగిస్తున్నాడు. కానీ యీవిశ్వవిద్యాలయము అప్పారావుకి డాక్టరెట్ గానీ కనీసం డిప్లొమా అన్నా సమర్పించలేదు. ఏ సాంస్కృతిక సంస్థా యే "ఋణకరణ నిపుణ" రుబిలాన్ని యిచ్చి గౌరవించలేదు. అది ఆంధ్రజాతికే అవమానకరమని అప్పారావు అభిమానులు, శిష్యసమానులు అంటారు. అప్పారావు గనుక కీర్తి శేషుడైతే అంత గొప్పశాస్త్రం సశించిపోతుందిగనుక అధికారులు సత్వరమే తగుచర్య తీసికోవాలని మెమోరాండ మొకటి పంపించారట. అది బుట్టదాఖలైందని కొందరూ, అధికారుల విచారణలో వుందని మరికొందరూ. రెడ్‌టేపు కాళ్లకడ్డంపడి యెక్కడో మొగ్గలేస్తూందని కొందరూ అనుకొంటున్నారు. ఏది నిజమో తెలియదు.

అప్పారావు నిస్వార్థంగా, ప్రతిఫలాపేక్షలేకుండా తన ఋణశాస్త్రాన్ని ఋణదాతలకి అంకితమిచ్చేసాడు. కృతియిచ్చినందుకు తనకు చెయ్యిన్నూటా పదార్లు యిచ్చి సత్కరించమని గానీ, సన్మానసభ చేయించి కాశ్మీరు శాలువా కప్పించమని గానీ, తన కావ్యాన్ని పొగడుతూ సత్రికల్లో సమీక్షలు వేయించమనిగానీ, చెల్లికపోయినా పదివేల కాపీలు అచ్చేయించమనిగానీ బాధించలేదు. చూసారా యెంత త్యాగమూర్తో! స్వార్థంతోపాటు అప్పులను కూడా త్యాగంచేసాడు. అప్పారావుకి సన్మానం చేయించడానికి (ఋణసంగ్రహణ నిల్వరిజ్యూబిలీ నిమిత్తం) వాడిని బాగా యెరిగిన వారిదగ్గర మాత్రియే తలకోరూపాయా చందా మాత్రమే వసూలు చేసిక వొక్క రాజధాని నగరంలోనే కనీసం అయిదారువేలు పోగు పడుతాయని యెవరో అంచనాల ప్రవీణులు అన్నారట. అప్పారావంటే కిట్టని పెద్దమనుషులు కొందరు వెంటనే కాదు కనీసం పదివేలు అని సవరణ ప్రతిపాదించారు. ఎల్లక్షణాలలో నిల్చొనుంటే అప్పారావు వ్రజల్లో తనకున్న ప్రఖ్యాతితో ఎమ్మెల్యేవో, కనీసం కౌన్సిల్లరో అయుండేవాడు. కానీ అప్పారావుకి అవదవులంటే గిట్టవుం

భాగ్య నగరపుర వీధులలో అప్పారావుకి తెలియనిదంటూ లేదు. ప్లానింగ్ ఆఫీసర్లూ, తపాలా శాఖా, పోలీసు డిపార్టుమెంటూ యెరుగని సందుగొందులు అప్పారావు కెరుక. ఒకమారు ఒకాయ సందుకొ తాను ఫలానా చోట నివసిస్తున్నానూ అని నిరూపించు కోవాల్సి వచ్చిందట యెవరిదగ్గరా

కానీ ఫలానాచోట నాయిల్లుండే అని తెలియ జెప్పడం ఆయనకు చేతకాలేదు. ఆయన తక్షణం అక్కడే అప్పులని వేటాడుతున్న అప్పారావుని పట్టుకొని బ్రతిమాలి, పదిరూపాయలు అప్పిచ్చి తీసుకొచ్చాడు. అప్పారావు లాయరులా టకటకా వొక్కొక్క పాయంటే చెప్తూ, ఆయన యిల్లు యెక్కడవున్నదీ నిరూపించేసాడు. అక్కడ వున్న వారిలో వొకరు బోలెడంత ఆశ్చర్యపడి (లేచి) "నేను పుట్టిందగ్గర్నుంచీ నగరంలోనే వుంటున్నానకదా. కానీవాకంటినెవ్వడూ ఆవిధివడలేదే" అన్నారుట. "మరి! నాకు అవిధికి అవతల వీధిలో అప్పు పుట్టిన దగ్గర్నుంచీ దాన్ని చూస్తూనే వున్నాకదా" అన్నాడు అప్పారావు.

మర్నాడు స్థానిక పత్రికలన్నీ యీ వార్తకు నగిషీలు చెక్కి, బోర్డర్లు కట్టి ఫ్రంటుపేజీల్లో ప్రచురించేసాయి. దాంతో అవిధికీ, అవిధిని ఉద్ధరించిన అప్పారావుకీ అమెరికాను కనిపెట్టిన కొలంబస్‌కి వచ్చినంత పాప్యులారిటి వచ్చేసింది మెజారిటే వ్రజల్లో. అప్పారావు వద్దని మొత్తుకొని మొరాయించినా, నిరశన వ్రతం పూనుతానని బెదిరించినా అధికారులు వినిపించుకోకుండా అవిధికి "అప్పారావూ స్ట్రీట్" అని పేరు పెట్టేసారు. అవిధిపేరు అందరూ అప్పారావు పేరే పెట్టడం న్యాయమని శామసుందరూ సంతశాలు చేసిన మహాజరొకటి చాలు పరచడం మూలంగా అంతపని జరిగిపోయింది. ఆప్పారావు హాజరు కాకపోయినప్పటికి నామకరణ ఆవిష్కరణ సభ దిగ్విజయంగా జరిగిపోయింది.

ఇంతకీ అసలు సంగతేమిటంటే అప్పారావు అప్పులవారి నుండి మొహం చాటేసి తిరగడానికి ఆ వీధిని రహదారి కింద వాడుకునేవాడట ఇప్పుడా వీధికి సైనుబోర్డు పేరూ-పల్లి సిటి వచ్చేయడం మూలంగా అప్పారావుకీ అప్పులిచ్చిన కొందరు ఆవీధిలోకూడా కాపలా కాయడం ప్రారంభించారు. ఆదారిమీద పోలేడు దిగులుపడిన అప్పారావు యికనైన తనకు తెలిసిన సందుగొందులను గూర్చి బయట పెడితే తనుచేసిన అప్పులను తిరిగి తిర్చేసినంత వొట్టిని ప్రతిజ్ఞ చేసాడు సమాచార శాఖ తంతి తపాలా పోలీసుశాఖలు అప్పారావుని సమాచారోద్యోగిగా తిసుకొనడానికి ప్రయత్నించాయి, కానీ అప్పారావు తోసిరానన్నాడు. అప్పులవారి బాధా, వీరి గొడవా పదిలించుకు సందుగొందులను మారువేషం వేసుకొని తిరగటం ప్రారంభించాడు ఇది కథ.

అప్పారావు బహు భాషా పరిణుడు. వాడు యిప్పటికి తన అప్పుల అవసరార్థం మాట్లాడే భాషలు తెలుగు, హిందీ, యింగ్లీషు, ఉర్దూ, తమిళం, మరాఠీ, కన్నడం. కూటి కోసమే కోటి విద్యలు అని నమ్మి అప్పులు చేయడం ఒక ఆర్టుగా అభ్యసించాడు. ఎంత కొత్త వారితో నైనా పరిచయం చేసుకొని, అయిదు నిమిషాలు అవకాశమిస్తే తనకు గనక తక్షణం అప్పు యివ్వకపోతే నిలుచున్న పాటున మూడవ ప్రపంచ యుద్ధం వస్తుందేమో అన్నంత గాభరా పెట్టి అప్పు పుచ్చేసుకుంటాడు. భారత ప్రభుత్వమే ప్రజల దగ్గరా, విదేశాల దగ్గరా దేశ సౌభాగ్యార్థం అప్పులు తెస్తూండగా నాలాటి సామాన్యుడికి అప్పు అవసరముండదా అనేది అప్పారావు సూక్తి రత్నం. అప్పారావుని ప్లానింగ్ కమీషన్‌లో ఆర్థిక సలహా దారు లేక ఋణ సేకరణ సలహా దారుగానో నియమించుకుంటే ప్రభుత్వానికి మంచి ఛాన్సు. లేక విదేశాలుంచి ఋణాలు తేవడానికి వెళ్ళే కమీషన్‌లలో సభ్యుడిగా నియమించడం మంచిది. అప్పులు తేవడంలో అప్పారావుని మించిన అనుభవజ్ఞులు దేశం మొత్తం మీద లేరనడం అతిశయోక్తి కాపేరదు అప్పారావుకి అప్పులు చెయడం వెన్నతో పెట్టిన విద్య.

"నాకెందుకురా యీ కాగితం? అన్నాను. అప్పారావు "యోరి! నీకీ మాత్రం తెలియదట్రా! ఇది అక్షర లక్షలు విలువ చేస్తాయి తెలుసా? కిరాతార్జునీయం వ్రాసినకవి....ఎవరబ్బా అదే?.... భారతి....సుబ్రమణ్య భారతిగా మోసు.... అంటూంటే నేను అడ్డుపడ్డాను "భారతి కాదు భారవి." ఆ ఆ భారతే. ఎవరైతేనేంలే. ఆ భారవి ఒకాయన దగ్గర ఒక పద్యం కాకట్టుకొని అప్పుపుచ్చుకున్నాడనీ, ఆ పద్యం వలన ఆయనకి గొప్పమేలు కలగడం వలన ఆయన భారవికి అక్షరలక్షలిచ్చి సన్మానించాడనీ వినేవుంటావు నేనొకటి కాదు తొమ్మిది పద్యాలిస్తున్నాను, ఇది నీకెంతైనా మేలుచేస్తాయి. ఉంచుకొని పది రూపాయలు అప్పివ్వు" అన్నాడు.

"దీనిని ప్రతిదినమునూ పారాయణ చేసిన యెడల యిహ, పరములందు అప్పులు మిక్కిలి సులభముగా లభ్యపడును. పాతఋణదాతలు (తప్పించుకొని తిరిగినట్లైతే) నిన్ను తేరి చూడజాలరు. "అని ఫలశ్రుతికూడ చెప్పాము.

ఆ పద్యాలన్నీ కాపీరైటులు అంటే ప్రఖ్యాత కవులపద్యాల స్టయిలని కాపీ కొట్టిన బాపతు అన్నమాట రైటేనని అప్పారావు పల్లెగ్గా వొప్పేసుకున్నాడు వాటిని బ్లాక్‌మార్కెట్లలో అమ్మె

(మిగతా 6వ పేజీలో)

ఈవారం గ్రహబలం

15-4-1962 మొదలు 21-4-1962 వరకు

గ్రహస్థితి

మేషంలో రవి, బుధ, శుక్రులు కర్కాటకంలో రాహువు మకరంలో శని. కేతువులు, కుంభంలో గురువు మీనంలో కుజుడు, సింహ, కన్య, తుల లలో చంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి. కృత్తిక 1)

మీకు కాలం బాగుంది దైవబలంతో ఇంతకు ముందు అధైర్యంగా తోచిన విషయాలలో జయం పొందుతారు ఇతరులమీద ఆధారపడవలసిన అవసరం లేకుండా మీ రెక్కల మీద మీరు నిలబడ కల్గుతారు. వ్యవహారాలు మీ సలహా ప్రకారం రాణిగా పరిష్కారానికి వస్తాయి, విద్యాసంబంధమైన అనుకూలతలు కల్గును. బంధుమిత్ర వృద్ధి కల్గుతుంది. కొద్దిగా ఉష్ణాధిక్యం వల్ల జ్వరాధి పీడలు కలుగవచ్చు. కుటుంబంలో ఆనందంగా గడిచిపోతుంది. అధికారులవల్ల కావలసిన పనులు నెరవేరుతాయి. మనోధైర్యం ఉందని అధిక భారాలుపైన వెట్టుకోవద్దు. కొన్ని సందర్భాలలో నిష్కర్షగా మాట్లాడి ఇతరుల మనస్సు నొప్పికలుగుగ చేస్తారు. ఆదాయవృద్ధి కల్గుతుంది. పెద్దల సాంగత్యం లభిస్తుంది. అప్పులు ఇవ్వడం రాబట్టుకోడంలో శ్రమ పడకుండా పనులు జరుగుతాయి. పాడిపంటలూ అభివృద్ధిగా ఉండును. కాంట్రాక్టు పనులలో అధికారులను కట్టుకుని లాభపడతారు. గౌరవ మర్యాదలు కాపాడుకుంటారు. సంఘ కార్యాల చర్చలు జరుపుతారు. వృత్తి వ్యాపారాలు మీ అంచనా ప్రకారం ముందుకు నడుస్తాయి. ఉద్యోగ ప్రయత్నాలు కలసి వచ్చును.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి,మృగశిర 1,2)

మీరు ఉత్సాహంగా ఉండడానికిచేసే ప్రయత్నాలు కొద్ది ఆటంకాలతో నెరవేరును. ఆటంకాలు ఎవరివల్ల జరుగవు. మీరే అనుమానాలతో ఒకటి అనుకుని ఇంకోటి చేసి తెచ్చుకున్నవే. ఆదాయం పెరిగే అవకాశాలు కనపడవు మీరు అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. వాటిని సర్దుబాటు చేయడానికి ఋణం చేయవలసి ఉంటుంది. మీకు ఎన్ని అంతరంగికబాధలు వాపైకి డాంబికంగా సంచరించి ఎవరికి తోటులేనట్లుగా కనపడతారు. కుటుంబంలో కొన్ని మార్పులు వచ్చును. బంధువుల తాకిడి పెరుగుతుంది. భార్యతలు పెరగడంవల్ల కొద్దిగా అనారోగ్య సూచనలు కన్పించును. ఆకస్మాత్తుగా ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. వాగస్తులతో గవర్నమెంటుతో సంబంధించిన లెక్కల వ్యవహారాలు సంప్రదిస్తారు. అధికారులను మీ మార్గానికి తిప్పుకుంటారు. పిల్లలవల్ల కొద్ది విసుగుదల కల్గుతుంది. కాంట్రాక్టుపనులు చురుకుగా సాగవు. వృత్తి వ్యాపారాలు సర్దుబాటు చేసుకుంటూ గౌరవంగా జరుపుకుంటారు. ఉద్యోగం సక్రమంగా నడిచిపోతుంది.

మిథునం

(మృగశిర3,4, ఆరుద్ర, పునర్వసు1,2,3)

ప్రస్తుతంలో మీ మాటకు, చేతకు లోపముండదు మీరు అనుకున్న ప్రకారం పనులు జరుపుకుంటారు. వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. విరోధులు మిత్రులౌతారు. అగ్రిమెంట్లు, వ్రాతకోతలు పూర్తి అవుతాయి. అధికారులవల్ల సహాయం పొందుతారు. యంత్రములు. వాహనములవల్ల లాభిస్తుంది. భూములు, గృహములు అభివృద్ధి ప్రయత్నాలకు అప్పులు సహాయపడతారు. ఆదాయం పెంచే ప్రయత్నాలు కలసి వస్తాయి. ఉపకారాల కోసం డబ్బు ఖర్చుచేస్తారు. కాంట్రాక్టు పనులు సంపాదిస్తారు చేతిలో ఉన్న పనులకు నౌకర్లను పెంచుతారు ఇంజనీర్లకు రిసెర్చిచేసే వారికి ఉత్సాహం కల్గుతుంది. మీకు సంబంధంలేని పనులలో తలదూర్చి శ్రమపడకుండా చూసుకోండి, బంధువృద్ధి కల్గుతుంది. విద్యావ్యాసంగాలలో జయం పొందుతామనే ధైర్యం కల్గుతుంది. దూరబంధువుల నుండి, సంతోషకరమైన వార్తలు వచ్చును. ప్రయాణాలు చేస్తారు. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా నడుచును. ఉద్యోగంలో మీ ప్రయత్నాలు కలిసివస్తాయి. 15,16లలో ధైర్యసాహసాలుచూపు కల్గుతారు. పిల్లలు దూరమౌతారు.

కర్కాటక

(పునర్వసు 4. పుష్యమి. ఆశ్లేష)

అనుకున్న పనులు నిరాటంకంగా సాగిపోతాయి, ప్రయాణం చేయడం జరుగుతుంది. దానితో మీరు జీవితంలో అనుకోని పని పాదించకల్గుతారు. మీ ప్రజ్ఞా విశేషాలు అందరూ మెచ్చుకుంటారు. మీరు మాత్రం దైవబలాన్ని నమ్ముతారు. అధికారులవల్ల సహాయం లభిస్తుంది. మీకు కావలసిన ఒక ఆప్తునకు స్థాన చలనం కలుగుతుంది. మీ మాట సహాయంతో ఇతరులకు ఉపకారం చేస్తారు. అర్థికంగా సంతోషం కల్గుతుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూలత కల్గుతుంది. గౌరవ మర్యాదలు అభివృద్ధి చెందుతాయి కుటుంబంలో చికాకులు తొలగి సమరసత్వం ఏర్పడుతుంది. సంతానంలో ఒకరు ఉద్యోగరీత్యా మిమ్ములను విడచిపోవలసి ఉంటుంది. సంతాన ప్రాప్తి కుటుంబ వృద్ధికల్గుతుంది. భార్యతలు వద్దనుకున్నా పైన పడతాయి. దాన ధర్మాలకు డబ్బు ఖర్చు చేస్తారు. పితృవర్గ బంధువులలో అనారోగ్యం చేస్తుంది. స్థిరాస్తికి సంబంధించిన అగ్రిమెంట్లు లావాదేవీలు అనుకూలించును పశువాహన వృద్ధి కల్గుతుంది. బంధువుల శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి చేస్తారు. ఉద్యోగంలో సంతోష వార్తలకోసం ఎదురు చూస్తారు.

సింహం

(మఘ పుబ్బ, ఉత్తర 1)

మీ పనులయందు బలం చాలావరకు ఉపయోగిస్తారు. ఆటంకాలు తొలగిపోతాయి. లోగడ ఉన్న అనుమానాలు పెద్దలతో అభిప్రాయ భేధాలు పోయి మీకు అందరూ మిత్రులౌతారు. ఆర్థిక చిక్కులు పూర్తిగా వదలకపోయినా అవసరాలకు ఇబ్బందిరాదు. మిత్రుల సహాయముంటుంది. యంత్రములకు, మరమ్మత్తులకు డబ్బు ఖర్చు అవుతుంది. మీరు బయట వ్యవహారాలకు చూపినంత శ్రద్ధ కుటుంబ విషయాలలో చూపరు. అందువల్ల భార్య వగైరాలు మిమ్ములను నిష్ఠూర్యంగా మాట్లాడుతారు. పెద్దల సాంగత్యం చేస్తారు. ప్రయాణాలు చేస్తారు అరోగ్యాలు బాగుంటాయి. కమీషన్ బేరాలు. స్పెక్యులేషన్లు అనుకూలించును పుణ్యకార్యాలు చేస్తారు. అధికారుల వల్ల కావలసిన పనులు పూర్తి అవుతాయి. ఇన్స్యూరెన్స్ పనులుతృప్తిగా సాగును. అగ్రిమెంట్లు. కపులు కచపాలు తృప్తిగా నెరవేరుతాయి. వారాంతమందు గొప్ప ఆలోచనలు చేస్తారు. వృత్తి వ్యాపారాలలో ధైర్యంతో అభివృద్ధి సాగిస్తారు. ఉద్యోగంలో అధికారుల మనసు కనిపెట్టి జాగ్రత్త మీ ధర్మం నిర్వర్తిస్తారు.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2)

గ్రహానుకూలత తక్కువగా ఉంది మీరు ఎంత కృషి చేసినా వృధా అవుతుంది. ఫలితాలు అతృప్తిగా ఉండును. ఇందుకు తగినట్లు శత్రుబాధలుఉంటాయి ఆటంకాలు కల్గించే వ్యక్తులు ఉంటారు, త్రిప్పట ఎక్కువగా ఉంటుంది. కొందరు ప్రయాణాలు చేయవలసి ఉంటుంది. అందువల్ల శ్రమ, అనారోగ్యం తప్పసాధించేది ఉండదు. అధికారుల వల్ల నిందలు రావచ్చు అందువల్ల సాధ్యమైనంతవరకు ఏ పోట్యాలు కలుగ చేసుకోకుండా అంటే ముట్టుకుండా కాలం గడపడం మంచిది ఆదాయం పెరిగే అవకాశాలు కన్పించక పోయినా ఖర్చులు మాత్రం విపరీతంగా పెరిగిపోతాయి. పిల్లలవల్ల అశాంతి కల్గుతుంది. భార్యా వర్గ బంధువులలో అనారోగ్యంతోపాటు అతృప్తి కరమైన వార్తలు వింటారు కోర్టు కచ్చేరి వ్యవహారాలు వాయిదా వేయించుకోండి. భూగృహ పనుల వల్ల చిక్కులు వచ్చే సూచనలున్నవి. శుభ కార్యాలు కలసి రావు వృత్తి వ్యాపారాలలో ఫలితం కన్పించక పోయినా శ్రమ ఎక్కువగా ఉంటుంది. ఉద్యోగులలో ఎదుటివారి మనసుకని పెట్టి మెలగడం మంచిది.

తుల

(చిత్త 3 4 స్వాతి, విశాఖ 1,2,3)

గ్రహస్థితి చాలావరకుఅనుకూలంగా మారింది. మీ ప్రయత్నాలు క్రియారూపంధాల్చును మీ పలుకుబడి అన్నిరంగాలలో పెరుగుతుంది. మీరు తూచినట్లుగా జాగ్రత్తగా మాట్లాడి చెట్టుచెడకుండా కాపాడుకుంటారు. అందువల్ల మీరు చెప్పిన మాట కాదనే వారుండరు సంతానం వల్ల సంతోషం పొందుతారు. కుటుంబంలో ఆనంద సంతోషాలుకల్గును. ఆర్థిక వృద్ధికి అవకాశాలున్నవి. అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడులు పెంచుతారు. భార్యావర్గ బంధువులలో అనారోగ్య వార్తలు వింటారు. పనుల వత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఒకప్పుడు దూర దేశపు మనుష్యులతో సంప్రదింపులకు ప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రుల శుభ కార్యాలలో పాల్గొంటారు. సంఘ కార్యాలలో అధిపత్యం వహించవలసి ఉంటుంది. స్థిరాస్తికి సంబంధించిన పనులు పూర్తి అవుతాయి. వ్రాతకోతలు అగ్రిమెంట్లు పూర్తి చేస్తారు. వివాహాలలో అనుకూలతలు ఉండును. విందులలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉండును ఉద్యోగంలో ప్రోత్సాహంగా ఉండును,వారప్రారంభంలోకొద్దిఅశాంతి కల్గించే సంఘటనలు వచ్చి సర్దుకుంటారు

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీరు తలపెట్టిన కార్యాలు బుద్ధిబలాన్ని వినియోగించి జయప్రదంగా నెరవేర్చుకుంటారు. కొన్ని సమయాలలో మితిమించిన ఆలోచనలు వెర్రి నమ్మకాలు పెట్టుకొని అనవసరపు శ్రమపడతారు. బాధ్యతల్లో పడ్డ శుభ సంతోష కార్యాలలో మీసహాయం అవసరముంటుంది. కుటుంబంలో ఆనందంగా గడిచి పోతుంది. విద్యాభివృద్ధికాలంజాగుంది. కాలెప్పాండెంట్స్ వల్ల లాభపడతారు. అధికారులతో చర్చలు జరుపుతారు. పైఅధికారులలో మార్పులు, ట్రాన్స్ఫర్లు కల్గును. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగిస్తారు. ప్రయాణాలు సాగవు దైవచింతన పెరుగుతుంది, కోర్టు కచ్చేరి పనులు అనుకూలించును. ఆదాయం పెంపుదల ప్రయత్నాలు కలిసి వస్తాయి, మీపలుకుబడి పెరుగుతుంది. ఉపకారాలుచేస్తారు. రిజిస్ట్రేషన్ పనులు పూర్తి అవుతాయి. వాగస్తులతో సంప్రదింపులుజరుపుతారు. వ్యాపార వృద్ధికి పెట్టుబడులు పెంచుతారు. ఉద్యోగంలో అభివృద్ధికి పోయే ఉద్యోగంలో సంతోష వార్తలకోసం అవకాశాలున్నవి. కొందరికి ట్రాన్స్ఫరు కలుగవచ్చు. వారాంతమందు దండుగ ఖర్చులు చేస్తారు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ1)

మీరు ఇతరులమీద ఆధారపడి లాభంలేను మాటలు చెప్పేవారేగాని సహాయంచేసే వారుండరు. చెప్పుకోడానికి కావలసినంత మంది బంధువులుంటారు. మీ అవసరానికి ఒక్కరు పనికిరారు భగవదనుగ్రహంవల్ల మీకు ఏలోటుఉండదు. అందరిని అర్థం చేసుకొని మీ రెక్కలమీద మీరు నిలబడ కల్గుతారు. మీకు రావలసిన పెద్ద మొత్తాలు చేతికందుతాయి. మీదగ్గరిడబ్బు ఉండడం కనిపెట్టి యీగలు ముసిరినట్లు నయితనంగా భార్యావర్గ బంధువులు చేరి సహాయం పొందుతారు. అధికారుల వల్ల గౌరవ పొందుతారు. ఊపిరి తిప్పుకోని పనులు చేతినిండా ఉంటాయి. కుటుంబంలో నామామాత్రం ఇబ్బందులుంటాయి. సంఘంలో గౌరవముంటుంది. పిల్లలవల్ల సంతోష వార్తలు వింటారు. దూరబంధువులకూ జాబులు వ్రాయడం వల్ల ప్రయాణాలు అవసరంలేకుండా కొన్ని పనులు జరుగుతాయి నూతన మిత్రుల పరిచయం చేసికుంటారు. అగ్రిమెంట్లు కాంట్రాక్టులు మీఅంచనా ప్రకారం అనుకూలించును వృత్తి వ్యాపారాలు లాభదాయికంగా ముందుకు నడుస్తాయి. ఉద్యోగంలో ఓర్పుతో వ్యవహరించి మంచిపేరు తెచ్చుకుంటారు. 17 నుంచి ధైర్య సాహసాలు పెరుగును.

మకరం

(ఉత్తరాషాఢ 4 శ్రవణం, ధనిష్ట 1 2)

మీకు కారణంలేని సందేహాలు వడుతూ ఉంటారు. మిత్రుల ప్రోత్సాహంతో కయాందోళనలు తొలగిపోతాయి, పనులయందు చురుకుదనం కల్గుతుంది. పుణ్యకార్యాలయందు ఆసక్తి చూపుతారు. ఆదాయం వృద్ధి అవుతుంది. స్థిరాస్తి పెంపుదలకు డబ్బు ఖర్చు చేస్తారు, అధికారుల వంటి పెద్దలను కలుసుకుంటారు. వివాదజయం కల్గుతుంది. భార్యావర్గ బంధువులకు ఉపకారాలు చేస్తారు. వస్తువాహనాలకు డబ్బు ఖర్చు అవుతుంది. కమీషన్, బేరాలు లాభించును. అగ్రిమెంట్లు పూర్తి చేస్తారు. నూతన ప్రయత్నాలు చేస్తారు. బంధువుల శుభకార్య నిర్ణయాలలో కలుగచేసుకుంటారు తిప్పటం, ప్రయాణాలు ఎక్కువగా ఉంటాయి. పండితులతో సద్గోష్ఠి సలుపుతారు. కాంట్రాక్టుపనులు సంతోషంగా జరుగును డబ్బు లావాదేవీలు వేచీలు లేకుండా జరుపుకుంటారు. భార్యవర్గపు బంధువులలో కొద్ది అనారోగ్య సూచనలున్నవి. పదిమందిలో మీప్రతిభ, పలుకుబడి పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలు ధైర్యంతో ముందుకు నడిపిస్తారు. ఉద్యోగంలో మీ ప్రయత్నాలకు పలుకుబడిగల వ్యక్తులు సహాయం చేస్తారు. 20,21 లలో కార్యజయం, విందులు అనుభవిస్తారు.

కుంభం

(ధనిష్ట 3,4 శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

మీకు ప్రతిపనీ దైవబలంతో నెరవేరుతుంది. పని ప్రారంభిస్తే ధైర్యంగా దాని అంతుతేలేవరకు వదల కుండా కృషి చేస్తారు. అంగబలంమనుష్యబలం ఉంటుంది. ఆదాయం పెంచే కృషి ఫలిస్తుంది. బయట నిలబడిన బాకీలు వసూలు చేస్తారు. వస్తువాహనాలు కొంటారు. నౌకర్లను పెంచుతారు. దేవతా దర్శనం చేస్తారు. విద్యావ్యాసంగాలు అభివృద్ధి చెందుతాయి. శుభ వార్తలు అందుతాయి, అగ్రిమెంట్లు; కమీషన్ బేరాలు లాభించును. వ్యవహారికరంగంలో మీబుద్ధి బలాన్ని వినియోగించి జయం పొందుతారు. భార్యావర్గం వల్ల శ్రమకల్గుతుంది. వారి కుటుంబాలలో శుభకార్యాల నిర్ణయాలలో మీ కృషి ఫలిస్తుంది. కొన్ని సమయాలలో కోపం తెచ్చుకుంటారు. ఎదుటి వారు మీమాటకు ఎదురు తిరిగితే మీరు ఓర్చుకోలేరు. అజాగ్రత్త వల్ల ధననష్టం. చోరభీతి కలిగే సూచనలున్నవి. అధికారులతో జాగ్రత్తగా ఉండండి. ప్రయాణాలు చేస్తారు వృత్తి వ్యాపారాల అభివృద్ధికి చేసే కృషి ఫలిస్తుంది. ఉద్యోగంలో అకారణ విసుగుదల చెందుతారు.

మీనం

(పూర్వాభాద్ర4. ఉత్తరాభాద్ర, రేవతి)

డాంబికం పెంచుకుంటారు. అందరు మిమ్ములను పొగడాలని బాధ్యతలు పైన వేసుకుంటారు. చిక్కులను ఎదుర్కొనవలసి ఉంటుంది. ప్రారంభించిన పనులు పట్టుదలతో నిర్వహిస్తారు. ఉద్రేకంతో మాట్లాడి కొందరితో విరోధాలు, నిష్ఠూర్యాలు తెచ్చుకుంటారు. మిత్రులకు సహాయంచేయడానికి దండుగ ఖర్చులు చేస్తారు. ఒక్కరూపాయి చొప్పేచోట వదిరూపాయిలు ఖర్చుఅవుతాయి. కొందరు మిమ్మల్ని కలహ ప్రసంగాలకు దింపడానికి ప్రయత్నిస్తారు. స్వల్ప గాయాలు, అపవాదులు వచ్చే సూచనలున్నవి.ధనవిషయంలో మొహమాటాలు పెట్టుకోకండి మెత్తబడితేరావలసిన బాకీలు వసూలు కావు. బంధువులతో అనుకూలత తక్కువ కుటుంబ విషయాలలో నూతన సమస్యలు ఎదురౌతాయి. స్త్రీలతో కలహాలు రాకుండా జాగ్రత్త పడండి గవర్నమెంటుకు సంబంధించిన పనులు వాయిదాబడతాయి. సంఘ కార్యాలలో తలమార్చకండి. వృత్తి వ్యాపారాలలో పోటీలు ఎక్కువగా ఉంటాయి. ఉద్యోగంలో విసుగు చెందుతారు. వార మధ్యలో నూతనవ్యక్తులను కలుసుకుంటారు.

మీ ప్రశ్నకు జవాబులు

కె. దా. గుప్త (డిచ్‌పల్లి) కష్టం మీద పరీక్ష ప్యాసవుతుంది.

యస్. వెం. రావు (చినలంగావురం) పరీక్షలో నెగ్గుతారు. యీ సంవత్సరంలో ఉద్యోగప్రాప్తి ఉన్నది.

సం.రా.కృష్ణమూర్తి (గుడివాడ)మూడు మాసములలోపల తీర్థయాత్రల ప్రాప్తి ఉన్నది. భార్య అనుకూలవతియు, రూపవతియు దొరుకును.

టి. రా. కృష్ణ (శికింద్రాబాద్) విద్య ఇంకా మూడు సంవత్సరములు జరుగుతుంది. వెంటనే ఉద్యోగ ప్రాప్తి ఉన్నది.

అ.సా.మూర్తి (తెనాలి) స్త్రీ వ్యామోహంలోపడి, జీవితము పాడుచేసుకోవద్దు. మీ భార్య యోగ్యురాలు స్త్రీ ధన ప్రాప్తి లేదు.

కో, వెం. సు (శాకినాడ) కోర్టు వివాదములలో జయము కల్గుతుంది రెండు సంవత్సరములు పట్టును.

అ.సూ.రావు (శికింద్రాబాద్) యీ సంవత్సరం ఆడపిల్ల వివాహము జరుగును. బంధువులవల్ల ధన సహాయం లభిస్తుంది

దే. జి. శాస్త్రి (విశాఖపట్నం) యీ వయసులో దేవతారాధన చాలా అవసరం. పిల్లల మీద ఆధార పడవలసిన అవసరంలేదు. మీకు మీ పెద్దల ఆస్తిలో కాలం ఆనందంగా గడిచి పోతుంది.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టినస్థలము పేరు.... ....
సమయము ....
పుట్టిన తేది ....
విలాసము ....

బల్గేరియా కథానిక:

నటుడు

గత శరదృతువులో నేను మా స్వగ్రామం వెళ్ళాను. అక్కడో రెండు రోజులున్నాక వేటకని వెళ్లాను. ఎండ తీవ్రంగా వున్నందువల్ల మిల్యూమామ చెవుల చెరువులో నీళ్లు తాగడానికి ఆగాను దూరాన రెండు కొండలమధ్య కట్టిన ఆనకట్ట కనిపిస్తూంది. నీటిలో అక్కడక్కడ చేపలువరిగెత్తుతున్నాయి చెక చెక మంటున్నాయి, వాటివల్ల అలలు చేస్తున్నాయి, ఆ ప్రశాంత వాతావరణంలో ఎవరికైనా నడుం వాల్చి ఒక నిద్దర తీద్దామనిపిస్తుంది.

— కాని మిల్యూమామ నిద్దర పోవడం లేదు. తెల్లగా సున్నంవేసిన గుడిక దగ్గరకు వెళ్ళాను. తలుపు వేసిఉంది కాని లోపల ఎవరినో తిడుతున్న గొంతుక విన్పించింది

"నీవు నన్ను మోసం చేయలేవు. మోసం చేద్దామకుకోన్నా సాగవు. "ఇసాగోను అవమానిస్తున్నావు, నేను న్యాయంగానే అడుతున్నాను కాని నువ్వు మతగురువు కోష్టాడిన్ లొంగురు గొంతును పోల్చుకొన్నాను. మిల్యూమామ లోగడ ప్రతిరోజూ సాయంత్రం మత గురువుతో కలసి పాచికలతో జూడ మాడేవారు నాకది బాగా జ్ఞాపకమే. అతడు మా పొరుగున ఉండేవాడు. చేతిలో పాచికలుపట్టుకునిబయలుదేరడం చూసేవాడిని. అతనికీ మత గురువుకీ కూడా యీ పాచికల ఆటంటే మహా సరదా రోజంతా ఆడుతూండేవారు

మత గురువు యీ ఆటకోసం రెండు మైళ్ళు నడచియినా ఎండలో వచ్చాడు గదా అనుకున్నాను.

"ఆగు! నీ పాచిక ఎక్కడుందేతో మళ్ళీ అక్కడే పెట్టు" అని కోపంగా కేక వేశాడు మిల్యూ.

"సం ఎందుకు వెనక్కు తీసుకోవాలి? నాకు అయిదూ మూడు వడ్డాయి".

"కాదు, అయిదూ, ఒకటేని"

"కాదు, అయిదూ, మూడూను!"

"కాదు, అయిదూ ఒకటి!"

"గుడ్డి వాళ్ళతో నేనాడను"

"నీ ఎత్తులు నాకు తెలుసోయ్, అట్టే మాటాడవంటే ఒక్క దెబ్బతో ఓడించగలను తెలుసా?"

"నీ మొహం ఓడిస్తావ్" అంటూ గట్టిగా బల్ల చేతితో గట్టిగా కొట్టాడు.

నెమ్మదిగా. మంచిగా వుండే యీ మిల్యూమామ నీడలోఎక్కడోవిశ్రాంతి తీసుకోకుండా ఈ వుక్కలో గదిలో కూర్చుని మన గురువుతో పొట్లాడుతున్నాడందుకో అనుకుని నవ్వుకున్నాను.

"నువ్వు మతగురువువి. కాని అబద్ధ మాడుతున్నావ్"

"నేను కాదు నువ్వే అబద్ధ మాడుతున్నావు నువ్వు అడలేక అబద్ధ మాడుతున్నావు" అన్నాడు మతగురువు. "నీ అదృష్టం బాగుందివాళ్ళ".

"నువ్వు రెండాటలు గెలిచావు. దానికే అదృష్ట వంతుడినను కొంటున్నావు నిన్ను ప్రోత్సహించడానికని ఓ రెండాటలు వదలాను. గ్రహించలేదు కాబోలు."

"వాగు, వాగు నీ ఇష్టమొచ్చినట్టూ వాగు" "మనం ఇరవై ఏళ్ళుగా అడుతున్నాము, నువ్వు నన్ను ఒకసారి మాత్రమే ఓడించావు. అది కూడానేను ఒదిలేయబట్టి."

"అయ్యా, మతగురువుగారూ, మీ బుద్ధి గడ్డితింటున్నది, మీ దగ్గర 100 లెవా గెలుచుకున్నాను మరచిపోయారా? ఈస్టర్ పండుగకు కొత్త టోపీ కొనుక్కున్నాను, హోటలులో అంతా చూశారుగదా: మరి నేనుకొన్న బ్రాందీ సీసా మాటేమిటి? నీ దగ్గర గెలిచిన డబ్బుతో నేను కొన్న కేకులు, బిస్కట్లకు ఒక బండి చాలదు".

"అందుకనే నేను నీతో ఆడదలచుకోలేదు. నువ్వు అందరితో చెప్పి అర్చాటం చేస్తావ్"

"అయితే ఆడడం మానెయ్"

"ఇదే ఆఖరిసారి, మరొక్కసారి నిన్ను ఓడించడానికి.... నువ్వు 100 లెవా గెలిచావా నాయనా? నీకు మరు పెక్కువయ్యా"

"ఓహో హో!" అంటూ గట్టిగా కేక వేశాడు మిల్యూ. నాకు కావలసినదిదే, బాగుంది, చాలా బాగుంది! ఇక నువ్వెళ్ళి నిద్రపో, ఇక నన్ను ఓడించలేవు; తరవాత లేవుతాలే! బల్ల మాత్రం ముట్టుకోక మవ్వికక ఏంచేసినా లాభం లేదు. చెత నయితే నన్ను ఓడించవయ్యా"

కాని మత గురువు మెల్లగా ఒక టొకటే వేసిఆటలో ముందుకు వెళ్ళేడు మిల్యూ మామ నిశ్శబ్దంగావున్నాడు మత గురువు తన చేతిలోని ఆట గెలుచుకుంటూ వుండడం చూసి మిల్యూ ఆవేశం పట్టలేకపోయాడు.

"నువ్వొట్టి మోసగాడివి! గెడ్డమున్న మోసగాడివి"

"మాటలు జాగ్రత్తగారాని"

"వెళ్ళవయ్యా మేకగడ్డం"

"నువ్వో నువ్వు దయ్యానివి"

"నేను దయ్యాన్నా?"

"చేత కానప్పుడు ఆడడమెందు కయ్యా పైనుండి దేవుడు చూస్తున్నాడు తెలుసా?"

"నీ దేవుడి మొహం మీద మట్టి పోస్తాను" గట్టిగా కేకవేసి మిల్యూ మామ బల్లమీద ఒక్క దెబ్బ కొట్టేడు, పాచికలన్నీ నేలమీదపడినట్టు వినాకు వినిపించింది: "నీకు ఇక దేహశుద్ధి చేస్తానుండు" అంటున్నాడు మిల్యూ.

వాళ్ళిద్దరూ యికతమ్ము కుంటారుగాలోలు. వాళ్ళి కాలాపాలు చల్లార్చాలని నేను తలుపుతోస్తేను.

"లోపలికి రావచ్చు." అన్నాడు మిల్యూ మామ.

కాని నేను తలుపుతోని గుమ్మంలోనే నిలబడిపోయాను. ఆశ్చర్యంగా గదిలో మిల్యూ మామ ఒక్కడే వున్నాడు.

"నువ్వు ఎవరితో ఆడుతున్నావు"?

"నేనొక్కడినే ఆడుకుంటున్నాను" అన్నాడు తన జూదం బల్ల వైపుకు తోస్తూ.

"కాదు నిజం చెప్పు, ఏడీ మతగురువేడి?"

"మత గురువా? మత గురువెందుకు నీకు! ఆ దొంగముండా కొడుకు మళ్ళీ అక్కడికి రాడు".

నేను పొట్టచెక్కలయ్యేటట్టు నవ్వేను మిల్యూ మామ ఏమీ గింజలు నములుతున్నాడు. అతడు ఆశ్చర్యంగా నావేపు చూశాడు.

"నువ్వెంత గొప్ప నటుడివయ్యా" అంటూ గట్టిగా నవ్వేశాను.

"ఏ. ఎవడేనా ఒంటరిగా వుంటే నటుడేమిటి. విషప్ ఐమిటి. ఏమైనా అవుతాడు. ఒంటరిగా వున్నప్పుడే నీ అసలు నైజం బయట పడుతుంది అంతేనా?".

వీరేశలింగం

(శివపేజీ తరువాయి)

సమకాలికులైన బావిలాల వాసుదేవశాస్త్రిగారు జాలియస్ సీజరు అనువాదము చేసిరి, వ్యాసరచనలో 1862లో సామిసేని ముద్దు నరసింహా నాయుడు 'ప్రమేయ'మను పేరున ఎనిమిది విషయములపై వ్యాసరచన గావించి 'హిత సూచని'యను గ్రంథమును ప్రకటించెను తిరుపతి వేంకట కవులు బుద్ధ చరిత్రము వంటి అనువాద గ్రంథములు ప్రకటించిరి. వీరేశలింగము పంతులుగారి ప్రభావము 20వ శతాబ్దప్రథమ పాదములైన కూడ ప్రసరించినది. చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు వీరేశలింగముగారి అడుగుజాడలలో నవలలు నాటకములు చరిత్రలు, ప్రహసనములు జీవిత చరిత్రలు మొదలైనవి రచించి వీరేశలింగము గారివలె బహుజనాభిమానమును చూఱగొనిరి. సాహిత్యమును సంఘంలోని దురాచారములను వ్యక్తపరచు శక్తియుతమైన సాధనగా పంతులుగారు ఉపయోగించినంస్కరణ కార్యములలో కృతకృత్యులైరి. అదే మార్గంలో చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి వంటి మహనీయులు కృషిచేసి సత్ఫలితమును సాధించిరి. వీరేశలింగం పంతులుగారు నవల, నాటకము, చరిత్ర ప్రహసనము మొదలైన రచనలలో చూపిన మార్గమే గడువాత వచ్చిన రచయితలకు దిక్సూచి అయినది.

ప్రభుత్వరంగంలోని పరిశ్రమల మహత్తర పురోగతి

ప్రభుత్వరంగంలో పరిశ్రమలఉత్పత్తి పాటవాన్ని పెంపొందించే నిమిత్తం ఎవార్డులను ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.

హిందూస్థాన్ మెషీన్ టూల్స్ సంస్థ 1960-61లో అత్యధికరెండు రెట్లు అధికంగా హైస్పీడ్ లేత్ పరికరాలను ఉత్పత్తి చేసింది. ఏవిధమైన విదేశ సాయం లేకుండానే ఉత్పత్తిని రెట్టింపు చేసే నిమిత్తం మరో యంత్ర పరికరాల ఫ్యాక్టరీ నిర్మించినది. ఈ సంస్థకు ప్రథమశ్రేణి ఎవార్డు లభించినది.

సర్వతోముఖంగా మహత్తర కృషిని ప్రదర్శించి పురోగమించిన హిందూస్థాన్ కేబుల్స్ లిమిటెడ్ మెరిట్ సర్టిఫికెట్ లభించినది. తంతితపాలాశాఖ అవసరాలకు అనుగుణ్యంగా ఈ సంస్థ ఇతోధికోత్పత్తికి పూనుకొన్నది.

1960-61లో 42.76 మిలియన్ల మెగా యూనిట్ల పెన్సిలిన్ ఔషధాన్ని ఉత్పత్తిచేసి పింప్రిలోని హిందూస్థాన్ ఆంటిబయోటిక్స్ లిమిటెడ్ మెంటో సర్టిఫికెట్ ను పొందింది. తృతీయ ప్రణాళికా కాలంలో ఈ సంస్థ ఏటా 60 టన్నుల వంతున "సి" విటమిన్‌ను ఉత్పత్తిచేస్తున్నది.

1960-61 లో ప్రదర్శించిన సర్వతోముఖాభివృద్ధికి ఇండియన్ టెలిఫోన్ కర్మాగారం యోగ్యతా పత్రాన్ని పొందింది. ఈ కర్మాగారం 1,14,014 టెలిఫోన్లనుఉత్పత్తిచేసి 46 లక్షల 58వేల రూపాయల నికరలాభాన్ని ఆర్జించినది.



బెంగుళూరులో హిందూస్థాన్ మెషీన్ టూల్స్ ఫాక్టరీలోని ఒక దృశ్యం

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని దూప్‌నారాయణపూర్‌లోఉన్న హిందూస్థాన్ కేబుల్స్ ఫ్యాక్టరీలో ఒక దృశ్యం

పింప్రిలోని హిందూస్థాన్ ఆంటిబయోటిక్స్ కర్మాగారంలో ఔషధాలను ప్యాకింగ్‌చేస్తున్న దృశ్యం



ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌లో ఉత్పత్తియైన టెలిఫోన్ పరికరాలను ఈ చిత్రంలో చూడవచ్చు

కలకత్తా చలనచిత్ర రంగం

కలకత్తా. ఏప్రిల్ 14

యువకులకు అభిమాన పాత్రమైన చిత్రం "అట్టల్ గోల్ విజయపాల" అనేదానికి యీ సంవత్సరం ప్రైమ్ మినిస్టర్ స

కంట్రాక్టర్ ఇక క్రికెట్ ఆడరా?

లండన్, ఏప్రిల్ 14

సంవత్సర కాలంలో తాను తిరిగి క్రికెట్ ఆట ఆడగలడన్న వార్తలపై వ్యాఖ్యానిస్తూ భారత క్రికెట్ కేప్టెన్ వారి కంట్రాక్టర్ అది అంత నమ్మకంగా చెప్పగల విషయం కాదన్నారు.

వెస్ట్ ఇండీస్‌లో క్రికెట్ మ్యాచ్ సందర్భంగా తలపై బంతి తగిలి తీవ్రగాయానికి గురి అయిన కంట్రాక్టర్ న్యూయార్క్‌నుంచి స్వదేశానికి వెళుతూ నేడిక్కడికి సతీసమేతంగా వచ్చినప్పుడు లండన్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. ఆయన కాలుగు రోజులు ఇక్కడగడిపి, స్వదేశానికి తిరిగి వెళ్ళే ముందు యూరప్‌లో కొంత కాలం గడుపుతారు.

కంట్రాక్టర్ ఇలా అన్నారు: ఇండియాకు వెళ్ళగానే కుడిచెవుపై గాయం మచ్చకు లోహపు ప్లేటు పొదగటానికి మరో ఆపరేషన్ చేయించుకుంటాను. ఆ తర్వాత నేను ఆట ఆడటానికి వీలుగా అయ్యేవరకు బహుశా 18 నెలలు పట్టవచ్చు.

"అయితే ఈ గడువు గురించి చెబుతున్నప్పుడు నేను మానసికంగా ఈ గాయం ప్రభావం ఎలా ఉంటుందనేవిషయాన్ని లెక్కలోకి తీసుకోవటం. క్రికెట్ పట్ల నా మానసిక ప్రవృత్తి ఇక ముందు ఎలా ఉంటుందో నాకు తెలియదు."

వెస్ట్ ఇండీస్ పోటీలలో ఇంత ఘోరంగా ఓడిపోతామని అనుకోలేదని కంట్రాక్టర్ అన్నాడు. దీనికి ముఖ్య కారణ మేమిటంటేవారు (వెస్ట్‌ఇండీస్) అన్ని శాఖలలోను చాలా బలంగా ఉన్నారు. వారని ఓడించడానికి చాలా బలమైన జట్టుకావాలి అని కంట్రాక్టర్ అన్నాడు.

ఇండియన్ రసాయనిక ఎరువుల యంత్రాలు

లండన్ ఎప్రిల్ 14

కేరళలోని ఆల్వే-ఫర్టిలైజర్స్-కెమికల్స్ ట్రావాన్‌కూర్ లిమిటెడ్ కర్మాగారంలో రసాయనిక ఎరువులను తయారు చేసే అదనపు యంత్రాలను వవర్-గ్యాస్ కార్పొరేషన్ అనే బ్రిటిష్ సంస్థ నిర్మించ నున్నది. కర్మాగారం విస్తరణ పనులను పౌ 1000000 లూ పౌ 1600,000లకు కంట్రాక్టు ఇచ్చారు. ఈ కొత్తయంత్రాల నిర్మాణం ఫలితంగా ఆల్వే కర్మాగారంలో ఇప్పటి కంటే చాలా ఏక్కువ రసాయనిక ఎరువులు తయారవుతవి.

ప్రకటన

ముషీరాబాద్ - రామనగర్ బస్తీలోని 1-7-989 నెంబరు ఇల్లు "ప్రేమ్ విలాస్" రిలేషన్ కమర్షియల్ కార్పొరేషన్ వారిచే 15-4-62 తేదీ ఆదివారం వేలం వేయబడుతున్నదని తెలుస్తోంది. ఈ ఇల్లు పేచీలో ఉన్నందున ఎవరూదానిని కొనరాదు. కొన్నట్లయితే అందుకు వారే బాధ్యులగుదురు. వివరాలు తెలుసుకొన దలచినవారు దయచేసి శ్రీ వి. ఎల్. శ్రీనివాసరావు బి. ఏ. ఎల్. ఎల్. బి. అడ్వొకేట్. 4-5-845 బడిచౌడి సుల్తాన్‌బజార్ చిరునామాతో సంప్రదించండి.

ఇట్లు
వి.ఎల్. ఆశీర్వాదము
హెడ్ పోస్ట్‌మన్, కాచిగూడ, 1-9-243
రామ్‌నగర్, ముషీరాబాద్.

R-247.

మతిస్థిమితం
కోల్పోయినప్పుడు
ఉన్మాదులవుతారు

* దస్తులు, అలవాళ్ళు విపరీతంగా ఉంటాయి
* శూన్యంలోకి చూపు
* విచారంగానునిస్పృహతోనుఉంటారు
* జ్ఞాపకశక్తి ఉండదు
* మీ స్వాధీనంలో మీరు ఉండరు
* భ్రమ

ఇవన్నీ ఉన్మాదుల గుణాలు మొగ్గగా ఉన్నప్పుడే త్రుంచివేయాలి

కవిరాజ్ పండిట్
దుర్గాదత్ శర్మ
వైద్యవాచస్పతి
గారిని

స్వయంగాగాని ఉత్తరప్రత్యుత్తరాల ద్వారాగాని సంప్రదించండి

నవరత్న కల్ప ఫార్మసీ
జలంధర్ సిటీ [ఇండియా]

మరి ఐదేళ్ళపాటు శ్రీగిరికి గవర్నర్ గిరి

:(o):

రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం ఆమోదించినట్టు ఉన్నతాధికారి వెల్లడి

ట్రివేండ్రం, ఏప్రిల్ 14

కేరళ గవర్నర్‌గానే శ్రీ వి. వి. గిరి మరో ఐదేళ్ళపాటు వ్యవహరిస్తారని ఒక ఉన్నతాధికారి పి. టి ఇ. విలేకరికి నేడిక్కడ తెలిపారు.

వచ్చే జూన్ 10వ తేదీలోపు శ్రీ వి. వి. గిరి గవర్నర్ పదవీ కాలంసమాప్తమవుతుంది. కానీ రాష్ట్రప్రభుత్వ అభ్యర్థనను అనుసరించి మరో ఐదేళ్ళపాటు శ్రీ గిరిని ఆ పదవిలోనే ఉంచడానికి కేంద్రం అంగీకరించినట్టు ఆయన అన్నారు

కేరళ గవర్నర్‌గా శ్రీ బూర్గుల రామకృష్ణరావు నుంచి గత ఏడాది జూలై ఒకటిన శ్రీ గిరి అధికారం స్వీకరించారు.

అంతర్గ్రహ యానం త్వరలో సాధ్యపడే సూచన

మాస్కో, ఏప్రిల్ 14

సౌరకూటమికి చెందిన యితర గ్రహాలకు వెళ్ళటానికి అనుకొన్న దానికంటే తక్కువ కాలమే పట్టవచ్చునని ప్రముఖ సోవియట్ ఖగోళ శాస్త్రజ్ఞుడయిన ఎకడమీషియన్ నికొలాయ్ బరబషోవ్ అభిప్రాయ పడుతున్నారు.

"కోమొమ్సొల్స్కయాప్రవ్దా" వార్తాపత్రికలో బరబషోవ్, మానవుడిని సువిశాలమైన ఆకాశంలోని నక్షత్రాల వద్దకు తీసుకొని వెళ్ళగల రోదసీ నౌక యింజన్లను రూపొందించటానికి సోవియట్ విజ్ఞాన శాస్త్రవేత్తలు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలియ జేశారు.

చంద్రమండలంలోనూ గ్రహాలలోనూ శక్తివంతమైన ఖగోళ యంత్రాల పరికరాలుగల నక్షత్రవేధశాలలూ, చిన్న చిన్న గ్రహాలలో అంతర్గ్రహయాన కేంద్రాలు వెలకొల్ప బడవచ్చునని కూడా బరబషోవ్ తెలియజేశారు.

ఐక్యరాజ్యసమితి అధ్వర్యాన ప్రపంచ నృత్య బృందం

మాస్కో, ఏప్రిల్ 14

సోవియట్ దేశ జానపద నృత్య బృందం వాయకుడు ఐగోర్ మొయిసీవే ప్రపంచ నృత్య బృందాన్ని స్థాపించటానికి కలలు కంటున్నారు.

"సోవియట్ యూనియన్" అనే పత్రిక విశేషరీతి యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన యీ విషయాన్ని తెలియజేశారు.

"ఆటువంటి నృత్య బృందాన్ని ఐక్యరాజ్య సమితి స్థాపించ వచ్చును. వివిధ దేశాలు, జాతుల ప్రతినిధులు అందులో ఉండాలి. అటువంటి నృత్య బృందం ప్రపంచానికి అన్ని దేశాల నృత్యరీతులను పరిచయం చేస్తుంది. ఇంతకంటే మానవులతో కూడిన మహోదాత్తమైన విషయం మరొకటి ఉంటుందా?"

పాతిక సంవత్సరాల క్రితం స్థాపింపబడిన సోవియట్ దేశ ప్రభుత్వ జానపద నృత్య బృందం 37 దేశాల్లోని 250 నగరాల్లో పర్యటించింది.

తూర్పుగోదావరిజిల్లా గ్రామోద్యోగుల సమావేశం వాయిదా

తణుకు, ఏప్రిల్ 14

ఈ నెల 14, 15 తేదీలలో కాకినాడలో జరుగనున్న తూర్పుగోదావరిజిల్లా గ్రామోద్యోగుల సభలు కారణాంతములవలన మరొక తేదీకి వాయిదా వేయబడినట్లు ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేశారు,

జలియన్ వాలాబాగ్‌లో మృతవీరులకు పుష్పాంజలి

అమృత్‌సర్, ఏప్రిల్ 14

దేశ స్వాతంత్ర్యానికై ప్రాణాలను అహుతిచేసిన మృతవీరులసంస్మరణార్థం నిన్న జలియన్ వాలాబాగ్‌లోని 45 అడుగుల ఎత్తైన "స్వాతంత్ర్యజ్యోతి" స్మారక స్తంభంవద్ద పుష్పాంజలి సమర్పణ జరిగింది.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని నెహ్రూ ఆంధ్రగవర్నర్ శ్రీ భీమసేన్ సాచార్, పంజాబ్ గవర్నర్ శ్రీయస్. వి. గాడ్గిల్, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డిప్రభృతి పుష్పగుచ్ఛాలను స్మారక స్థూపంవద్ద ఉంచటం జరిగింది.

కేంద్రంలో మరి 15 మంది మంత్రులు

[1 వ పేజీ తరువాయి]

ప్రధాని నెహ్రూ ప్రభృతులతో పాటే శ్రీ పాటిల్ కూడా మంత్రిగా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వు రద్దు చేయబడలేదుగనుక ఆయన నియామకం విషయంలో మరో ఉత్తర్వు జారీ చేయనవసరం లేదని అంటున్నారు.

స్టేట్ మంత్రులు, ఉపమంత్రులు, వారి శాఖల పూర్తి వివరాలు ఈ విధంగ ఉన్నాయి.

స్టేట్ మంత్రులు:

1. శ్రీ వి. ఎన్. దాతార్-దేశ వ్యవహారాల శాఖ.
2. శ్రీమైత్ర సుఖ్‌లాల్ హాథీ, కార్మిక ఉద్యోగ శాఖలో కార్మిక వ్యవహారాలు.
3. శ్రీమతి లక్ష్మీమేనన్, విదేశాంగ వ్యవహారాలు.
4. శ్రీ కొత్త రఘురామయ్య రక్షణశాఖ.

ఉపమంత్రులు;

1. శ్రీ బి. ఆర్. భగత్, ఆర్థికశాఖ
2. డా॥ ఎమ్. ఎమ్. మోహన్ జాన్-సాంస్కృతిక సంబంధాలు, శాస్త్ర పరిశోధనలు.
3. శ్రీ షానవాజ్ ఖాన్-రైల్వేలు.
4. శ్రీ ఎ ఎమ్ థామస్, ఆహార శాఖ.
5. శ్రీ ఆర్. హెచ్. హజార్నవీస్-న్యాయ శాఖ.
6. శ్రీ ఎస్. వి. రామస్వామి-రైల్వేలు.
7. శ్రీ అహమద్ ముహియొద్దీన్-రవాణా కమ్యూనికేషన్లు
8. శ్రీమతి శారదేశ్వరి నిస్సా-ఆర్థిక శాఖ
9. శ్రీ పి. ఎస్. నస్కర్ - పనులు, గృహనిర్మాణ, సరఫరాల శాఖ.
10. శ్రీ బి. ఎస్. మూర్తి-సమాజాభివృద్ధి పంచాయతీ రాజ్యం.
11. శ్రీమతిసౌందరం రామచంద్రన్-విద్యాశాఖ.

ఈ నియామకాలు వారు స్వతంత్ర స్వీకారం చేసినప్పటి నుంచి అమలులోకి వస్తుంది.

దక్షిణ రొడీషియాలో తెల్లవారి నియంతృత్వం

సమితి ఉపసంఘానికి విమాజ నోద్యమంపై విజ్ఞప్తి

లండన్, ఏప్రిల్ 14

దక్షిణ రొడీషియాలో శ్వేత జాతీయుల నియంతృత్వం పూర్తిగా ప్రబలి ఉన్నదని వలస విమోచనోద్యమం ఐక్యరాజ్య సమితి ఉపసంఘానికి తెలియజేసింది.

జాతి విద్వేష ప్రమాదాన్ని తొలగించేందుకు ఎన్నికలకు ముందుగానే దక్షిణ రొడీషియారాజ్యాంగాన్ని రద్దుచేయాలని కూడా వలస విమోచనోద్యమం కోరింది.

దక్షిణ రొడీషియాలో దాదాపు 25 లక్షల మంది ఆఫ్రికన్లు ఉండగా యూరపియన్లు దాదాపు 8 లక్షలు మాత్రమే ఉన్నారనీ, వారి యిప్పుడు ప్రస్తుతం సంపూర్తిగా తెల్లవారి నియంతృత్వం చలామణి అవుతున్నదని ఐక్యరాజ్య సమితి ఉప సంఘానికి సమర్పించిన నివేదికలో పేర్కొన బడిందని ఒక ప్రకటన తెలియ జేస్తున్నది.

అణ్వస్త్రపరీక్షకు అమెరికా నిర్ణయం

పునః పరిశీలించవలసిందిగా జపాన్ విజ్ఞప్తి

టోక్యో ఏప్రిల్ 14

జాన్‌స్టన్ దీవుల పరిసరప్రాంతాలను అణ్వస్త్ర ధాతవపరీక్షలకు రెండవ ప్రదేశంగా ఉపయోగించాలన్న అమెరికా నిర్ణయానికి జపాన్ ప్రభుత్వం నిరసనను ప్రకటించిందని జపాన్ విదేశాంగమంత్రిత్వశాఖ నేడొక ప్రకటనలో తెలియజేసింది.

అణ్వస్త్ర పాటవపరీక్షల విషయం తమ నిర్ణయాన్ని పునః పరిశీలించ వలసినదిగా కూడా అమెరికాను జపాన్ కోరినట్లు ఈ పరీక్షలవలన తమ దేశానికి ఏమైనా నష్టం వాటిల్లినచో తగు నష్టపరిహారాన్ని అమెరికామంది కోరే హక్కును కూడా తాము కలిగిఉన్నామని అమెరికాకు తెలిపిందని తెలుస్తున్నది.

జపాన్ తుది నిరసనపత్రం అమెరికాకు ఈ నెల 9 వ తేదీన పంపబడింది.

సముద్రం నుంచి ఆహారం

లండన్, ఏప్రిల్ 14

1960 నాటికి 400 కోట్లుమేరకు పెరిగే ప్రపంచ జనాభాకు ఆహారాన్ని సమకూర్చే మార్గాలను లండన్ రాయల్ స్టాటిస్టికల్ సొసైటీలో జరిగిన నిపుణుల సమావేశంలో చర్చించారు. ఇప్పటి ఆహార పదార్థములను ఎక్కువ చేయడమే కాక కొత్త ఆహారాన్ని కనిపెట్టడం కూడా అవసరమని శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడ్డారు. ఆహారానికి ఉపయోగపడే కొత్త జంతువులను పెంచి, ఆకులనుంచి మాంసకృతులను తీసే పరికరాలను కనిపెట్టడం అవసరమని ఆచార్య ఎన్. డబ్ల్యు పిరిరీ సూచించారు. భూమిపై ఉండే జంతువులవలే జలచరాలను ఆహారం కోసం పెంచే పద్ధతులను రూపొందించాలని ఆచార్య రిచ్ బాల్డర్ సూచించారు.

ఐదు పి.సి.సి.లకు కొత్త అధ్యక్షుల ఎన్నిక

:(o):

ఎ. ఐ. సి. సి. వర్కింగ్ కమిటీ ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య మంత్రులయిన అస్సాం, రాజస్థాన్, బీహార్, ఆంధ్ర, పంజాబ్ రాష్ట్రాలలో తిరిగి పార్టీ అధ్యక్షి పదవులకు ఎన్నికలు జరపాలని ఆయా ప్రదేశ్ సంఘాల కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఆదేశించింది.

పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయిన ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు మాత్రం, తిరిగి ఎన్నికలు జరిగే వరకూ తమ పదవులలో ఉండవచ్చని కమిటి ఉత్తర్వు చేసింది.

నేటి సమావేశంలో ఎన్నికల ఫలితాలపై సమీక్షించారు.

నగర హోటల్‌లో దొంగతనం

కలకత్తా యాత్రికుని కెమేరా, బట్టలు గల్లంతు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14

కలకత్తానుంచి వచ్చిన శ్రీ పి.సి. మాథూర్ అనే ఆయన నగరంలోని ఒక హోటల్‌లో బసచేసి, బయటకి వెళ్ళివచ్చేవరకూ గది తలుపు తాళం బద్దలుకొట్టి ఉంది. తెరచిఉన్న సూట్‌కేసును చూడాగా ఒక కేమరా, రు 800 ల విలువగల బట్టలు అపహరింప బడినట్టు తేలింది. పోలీస్ అసిస్టెంటు కమిషనర్ (క్రయమ్స్) శ్రీ ఆర్. వి. సుబ్బారావు పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీ మోహియుద్దీన్ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

సిరియా అధ్యక్షునిగా తిరిగి కుద్సి నియామకం

దమస్కస్ రేడియో ప్రకటన

బిరూట్ ఎప్రిల్ 14

సిరియా అధ్యక్షునిగా నజీమ్ కుద్సి తిరిగి నియామక మయినట్టు దమాస్కస్ రేడియో నెటిరాత్రి ప్రకటించింది.

కుద్సి సమర్పించిన రాజీనామాను ఆమోదించడం జరగలేదని అధ్యక్ష పదవిని స్వీకరించడానికి ఆయన అంగీకరించారని సర్వసేనాని జనరల్ అబ్దుల్ కరీం జహరుద్దీన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

పార్లమెంటును రద్దుచేసినదీ లేనిదీ పేర్కొనకుండానే, వచ్చే జూన్ స్వామిక వర్షిభుత్వమే కొనసాగాలని తాను వాంచిస్తున్నట్టు సర్వసేనాని పేర్కొన్నారు

సిరియా అధ్యక్ష పదవిని తిరిగి కుద్సి అలంకరించడం వల్ల శాంతికంగా రాజకీయ సంక్షోభం అదృశ్యమైనప్పటికీ, గత ఫిబ్రవరి నెల పరిస్థితే పునరావృతమైంది.

కుద్సి తన మంత్రి వర్గంలో నూతన సభ్యులను చేర్చుకొన్నప్పటికీ, దానివల్ల పరిపాలనలో ఎట్టి మార్పులు ఉండబోదు. లేకపోతే నూతన అభ్యర్థులకు ప్రవేశం లభిస్తుంది.

ఈ సంధికారంలో పౌరపాలనీ నిర్వహణపై నూతన ప్రభుత్వం నిఘా వేసి ఉంచినప్పటికీ, ఎంతకాలం ఈ సంధి యుగం కొనసాగుతుందో మాత్రం అవగాతం కావడంలేదు ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతామంటున్నారు కానీ ఎప్పుడు జరుగుతుందో మాత్రం బోధపడడం లేదు.

తెనాలిలో ప్రపంచఆరోగ్య దినోత్సవం

తెనాలి, ఏప్రిల్ 14

ఇండియా మెడికల్ అసోసియేషన్ శాఖ తెనాలివారు జనరల్ హాస్పటలులో డా॥ బి. యస్. ఎన్. శాస్త్రి ఆదివత్యమున ప్రపంచఆరోగ్య దినం జరిపారు.

జ్వరాల ఆసుపత్రి ఉద్యోగులపై దౌర్జన్యం

హైదరాబాదు ఏప్రిల్ 14

రోగివద్ద కాచుకొని ఉన్న వ్యక్తికి అన్నం తీసుకెళ్ళేందుకు తమను లోనికి వదలని కారణంగా జ్వరాల ఆసుపత్రి బంట్రోతులు ఇద్దరిపై ఇటీవల కొందరు దౌర్జన్యంగా ప్రవర్తించారు.

ఆసుపత్రి డాక్టర్లు ఇతర పరిచారులు ఈ సంఘటనను నిరసిస్తున్నారు.

అంటువ్యాధి రోగులుండే ఈ ఆసుపత్రిలో ప్రజల రాకపోకలపై కట్టుదిట్టమైన ఏర్పాట్లు ఉండడం అవసరమన్న విషయం పాఠకులకు విదితమే ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో మశూచితో బాధపడుతున్న వారి సంఖ్య అధికంగా ఉంది,

ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖోద్యోగుల సంఘం నగర శాఖాధ్యక్షుడు డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ చట్టాన్ని అతిక్రమించవద్దని అధిక శ్రమకు ఓర్చి మానవసేవ చేస్తున్న ఆసుపత్రి ఉద్యోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్‌కు డాక్టర్ విశ్వేశ్వరయ్య సేవలు

హైదరాబాద్, ఏప్రిల్ 14

సుప్రసిద్ధ ఇంజినీరు, రాజ్యాంగవేత్త డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య మరణవార్త నగరాన్ని విచార సాగరంలో ముంచివేసింది.

ఆయనపట్ల గౌరవ సూచకంగా భారత ఇంజినీర్ల సంస్థ హైదరాబాద్ శాఖను నేడు మూసివేశారు.

డాక్టర్ విశ్వేశ్వరయ్యకు హైదరాబాదు రాష్ట్ర అభివృద్ధితో సంబంధం ఉంది. రాష్ట్ర ఇంజనీరింగుశాఖ సలహాదారుగా ఆయన పనిచేశారు. 1908వ సంవత్సరంలో మూసినది వందలు విస్తార నష్టం కలిగించగా ఆ బెడదని వారణకు ఉస్మాన్ సాగర్ హిమాయత్ సాగర్‌ల నిర్మాణం ఆయన సూచనపై జరిగింది.

నిజామాబాదు జిల్లాలో నిజాం సాగర్ ప్రాజెక్టు నిర్మాణం, తుంగభద్ర ప్రాజెక్టు, నగరంలో డ్రైనేజీ పథకం మొదలగువాటికి డాక్టరు విశ్వేశ్వరయ్య బాధ్యులు.

మైసూరు గవర్నరు సంతాపం

మైసూరు గవర్నరు శ్రీ జయచామరాజ ఒడయార్ రాజధానుల నుంచి విడుదల చేసిన సందేశంలో, "డా॥ యం. విశ్వేశ్వరయ్య అస్తమించారన్న విషాద వార్త విని చాలా దుఃఖించానని" పేర్కొన్నారు.

వెంకట కృష్ణయ్యర్ శ్రద్ధాంజలి.

డాక్టర్ విశ్వేశ్వరయ్య మృతితో దేశానికి ఇదివర కెన్నడూ సంభవించని తంటి నష్టం జాటిల్లిందని, ఆయన మరణం మూలంగా జాతి వివిధ రంగాలలో ఏర్పడిన నష్టం ఒక ఎత్తుకాగా, ఇంజనీరింగు విద్యకు కలిగిన నష్టం ఒక ఎత్తుఅని రాష్ట్రప్రభుత్వం జరిగేవన్ సలహాదారు శ్రీ యల్. వెంకట కృష్ణ అయ్యర్ సంతాపం ప్రకటించారు.

జూదంలో నష్టపడి యువకుని ఆత్మహత్య

నిజామాబాద్, ఏప్రిల్ 14

నిజామాబాద్ గుర్రుబాదిలో కల్లు అమ్ముకునే నారాయణ అనే 30 సంవత్సరాల వయస్సు గలవ్యక్తి గత బుధవారంనాడు విషం పుచ్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆ క్రితంరోజు జూదంలో తాను డబ్బు, ఉంగరాలు, రిస్టువాచ్ నష్టపడడం జరిగిందనీ కష్టాలనుంచి విముక్తి పొందేందుకు ప్రాణత్యాగం మంచి మార్గంగా తోచిందని అతడు ఉత్తరం వ్రాసిపెట్టాడు.

గురువారంనాడు మృత కళేబరాన్ని శవ పరీక్షకు పంపారు. (స్వ.వి.)

సిర్నపల్లి లంబాడా హత్యకేసులో ఒకని అరెస్టు

నిజామాబాద్, ఏప్రిల్ 14

సిర్నపల్లి లంబాడా తండాలో ఇటీవల జరిగిన రూప్లా అనే వాని హత్య కేసులో, అతని కనిష్టసోదరుడు రాములు అనే వానిని డిచ్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు.

ప్రాచ్య, పాశ్చాత్య విలువల పరస్పర అవగాహన

:(o):

అవసరమని నగర గోష్ఠిలో శ్రీ జగన్మోహనరెడ్డి అభిభాషణ

హైదరాబాద్ ఏప్రిల్ 14

ప్రాచ్య పాశ్చాత్య దేశాల సాంస్కృతిక విలువలను పరస్పరం అర్థంచేసుకునే ఉద్దేశంతో సమితి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంఘం తలపెట్టిన ఏడకంలో భాగంగా "భారతీయ జీవనంలో సాంప్రదాయ సిద్ధమైన విలువలు" అనే అంశంపై నేడు లాకాలేజీలో గోష్ఠి ఏర్పాటు చేశారు.

గోష్ఠికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహన రెడ్డి అధ్యక్షత వహించారు హైకోర్టు జడ్జి శ్రీ యన్. కుమరయ్య ఆధ్వరంలో చర్చలు జరిగాయి

భారత సాంప్రదాయ విలువలకు సంబంధించి మతం, తత్వశాస్త్రం, సాంఘిక, రాజకీయ, న్యాయశాస్త్రం విద్యారంగాలకు చెందిన వివిధ అంశాలపై వ్యాసాలు చదివారు.

ప్రాచ్య సంస్కృతిని పాశ్చాత్య దేశాలలోనూ, పాశ్చాత్య సంస్కృతిని ప్రాచ్య దేశాలలోనూ పరస్పరం అర్థం చేసుకోవలసిన అగత్యాన్ని శ్రీ జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు.

డాక్టర్ దివాకర్ల వెంకట అవధాని లలిత కళలను వివరించారు.

భారతీయ జీవనంలో సామాజిక విలువలు అనే అంశంపై హైదరాబాద్ సాయం కళాశాలలో ఆర్థిక శాస్త్రి పన్యాసకుడు శ్రీయం. శివాజి వ్యాసం చదివారు.

విద్యావిషయాలపై ప్రొఫెసర్ వి. వేదాంతశాస్త్రి నైతిక విలువలను గురించి శ్రీ యస్. పటరాజన్, శ్రీ బి. హనుమంతులు వ్యాసాలు పఠించారు.

ప్రొఫెసర్ జి. సి. వి. సుబ్బారావు వందన సమర్పణతో గోష్ఠి పూర్తియింది.

ఈ గోష్ఠి సందర్భంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో వెంకటరామరెడ్డి మహిళా కళాశాలవిద్యార్థిని కుమారి ఎ.సత్యవతిని ప్రథమబహుమతి. లాకాలేజికి చెందిన కుమారి అన్న పూర్ణకు రెండవ బహుమతి లభించాయి.

భీమగల్ సబ్‌తాలూకా ఏర్పాటు చేయాలి

మంత్రి శ్రీరామ చంద్రారెడ్డికి శాసన సభ్యుల మెమోరాండం

నిజామాబాదు ఎప్రిల్ 14

రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిని జాలకొండ నియోజకవర్గం నుంచి ఎన్నికైన శాసనసభ్యుడు శ్రీ జి. రాజారాం సందర్శించి అర్మూరు తాలూకాను పునర్వ్యవస్థీకరించి భీమగల్‌ను సబ్‌తాలూకాగా చేయాలని అభ్యర్థిస్తూ ఒక నివేదిక సమర్పించారు.

అర్మూరు తాలూకాలో 200 గ్రామాలకు పైగా ఉన్నాయనీ పరిపాలనా నిర్వహణ అసాధ్యమయే విధంగా ఇది వ్యాప్తి చెందినదనీ వివిధ అభివృద్ధి కార్యక్రమాలు రెవెన్యూ అధికారులకు అప్పగించడం జరిగినదనీ తత్ఫలితంగా ప్రజలు తమ పనులను సరిదిద్దుకోవడంలో పెక్కుఇక్కట్లకు లోనవుతున్నారనీ ఈ నివేదికలో పేర్కొన్నారు.

అర్మూరు కంటె సిరికొండ, మెట్‌పల్లిలకు దగ్గరగావున్న గ్రామాలు కూడా ఈ తాలూకాలోనే ఉన్నాయనీ అందువల్ల పరిపాలనా నిర్వాహణకు కూడా కష్టసాధ్యమనీ వివరించారు. వర్షాకాలంలో యిరుకుమూలల గ్రామాల నుంచి అర్మూరు రావడానికి ప్రయాణ సాధనాలు కూడా ఉండవనీ తత్ఫలితంగా ప్రజలు తమ పనులను నిర్వహించుకోవడంలో అనేక చిక్కులకు లోనవుతున్నారనీ అన్నారు భీమగల్ సిరికొండ రెవెన్యూ సర్కిల్స్‌లో మాస్తాడ్ పల్స్ట్రూట్ సర్కిల్స్‌లోని కొన్నిగ్రామాలను కలపి భీమగల్ హెడ్‌క్వార్టర్సుగా సబ్‌తాలూకాను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.

విద్యుచ్ఛక్తి ప్రమాదాలపై రిపోర్టులకు నిబంధనలు

24 గంటలలోగా చీఫ్ ఎలక్ట్రికల్ ఇనస్పెక్టరుకు అందజేయాలని ప్రభుత్వ విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 14

భారత విద్యుచ్ఛక్తి చట్టం నిబంధనల ననుసరించి విద్యుచ్ఛక్తి ప్రమాదాలు జరిగిన 24 గంటలలో ఆ విషయాన్ని ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరుకు మరియు ప్రాంతానికి సంబంధించిన ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరుకు తెలియజేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రత్యేక ఆదేశాలు ఉన్నా అట్టి రిపోర్టులు అందజేయబడటం లేదని తెలిసింది. తమ ఆవరణలలో విద్యుచ్ఛక్తి ప్రమాదాలు జరిగిన 24 గంటలలోగా ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరుకు, ప్రాంతానికి సంబంధించిన ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరుకు ఆ విషయాన్ని తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

ఆర్మూర్ హత్యకేసులో ముద్దాయిలు విడుదల

నేరం రుజువు కాలేదని సెషన్స్ జడ్జి తీర్పు

నిజామాబాదు, ఏప్రిల్ 14

ఆర్మూరు కిల్లుదుకాణంలో గతనెల ఆఖరులో జరిగిన నారాయణ అనేవాని అబేగ్రామస్థులు పిర్కెట్ రాజేశ్వర్, అతని ఇద్దరు సోదరులనూ, సెషన్స్‌జడ్జి శ్రీ వి. రామ్‌లాల్ కిషన్ విడుదల చేశారు.

హత్య జరగడం చూశామనిచెప్పిన ఐదుగురి సాక్ష్యాలనూ నమ్మతగం కాకుండా ఉన్నాయనీ, డాక్టర్ రిపోర్టు కూడా దానికి విరుద్ధంగా ఉన్నదనీ జడ్జి తమ తీర్పులో పేర్కొన్నారు.

శ్రీ మహమ్మద్ అలీ, శ్రీ కె. వి. శ్రీనివాసరావులు నిందితుల తరఫున వాదించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ గంగారెడ్డి ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు.

త్వరలో బిటిష్ ఉపగ్రహ ప్రయోగం

లండన్, ఏప్రిల్ 14

మొదటి అంతర్జాతీయ ఉపగ్రహం "ఎస్-51" ను బ్రిటన్‌లో తయారైన పరికరాలతో తర్వలో అంతరిక్షంలోకి పంపించాలని సంకల్పించారు. పౌ 2'00,000 ల ఖర్చుతో యీ పరికరాలను తయారు చేశారు. ఏప్రిల్ 17 వ తేదీలోగా యీ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోనికి పంపించాలను కుంటున్నామని పత్రికా ప్రతినిధుల సమావేశంలో అంతరిక్ష పరిశోధనల శాఖాధికారి జాతీయ సంఘం అధ్యక్షుడు సర్ హారిమాస్ చెప్పారు. మూడు దశలలో పైకి వెళ్ళే డెల్టా రాకెట్‌లో ప్లారిడాలోని కెప్ కానవరాల్ వద్ద యీ ఉపగ్రహాన్ని అమెరికా ఇంజనీర్లు అంతరిక్షంలో పంపిస్తారు. రెండవ, మూడవ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించేందుకు జరిగిన సన్నాహాలను కూడా వివరించారు సర్ మాస్.

12వ దిగి-జయ సంయుక్త వారం
జెమినీ వారి
ఘరానా
దర్శకత్వం సంగీతం
ఎస్ ఎస్ వాసన్ రవి
రాజేంద్రకుమార్ ఆశాపరేఖ్, ఆగా
నేడు 3 ఆటలు : 3-00, 6-15 9-30
మినర్వా జమరుద్
సికింద్రాబాద్ హైదరాబాద్
6వ వారం :
అశోక్ ఎంప్రెస్ కాంత్
నిజామాబాద్ రాయచూర్
—మహేశ్వరీ అండ్ కో రిలీజ్—

కిలోల లోనే కొనండి



దేశమంతటా
మెట్రిక్ తూనికలను
విరివిగా
వాడితీరాలి
న్యాయముగాను
త

వ్యాపార సరళి

కొత్తూరు నీతయ్య గుప్త
ఫోన్ . 4255

100 కిలోగ్రాముల తూకం

ఈ వారం 14-4-1962

తెల్లబియ్యం పా.	75-00	95-00
పల్లబియ్యం కొ.	68-00	75-00
[illegible]	54-00	55-00
[illegible]	57-00	60-00
[illegible]	57-00	60-00
[illegible]	50-00	51-00
[illegible]	65-00	67-00
[illegible]	63-00	64-00
[illegible]	60-00	61-00
[illegible]	61-00	62-00
[illegible]	60-00	61-00
[illegible]	44-00	46 —
[illegible]	36-00	38-00
[illegible]	36-00	37-50
[illegible]	128-00	130-00
[illegible] కందులు	36-00	39-00
[illegible] కందులు	42-25	44-81
[illegible]	48-00	51-00
[illegible]	65-00	71-00
[illegible]	42-00	48-00
[illegible]	26-00	27-00
[illegible]	34-00	40-00
[illegible]	120-00	190-00
[illegible]	65-00	90-00
[illegible]	5-00	10-00
గోధుమలు	58-00	65-00
[illegible] గోధుమలు	50-00	53-00
[illegible]	51-00	53-50
[illegible]	118-00	135-00
[illegible]	74-00	82-00
పెద్ద ఇలాచీ	100-05	106-00
[illegible]	33-50	34-25
[illegible] గింజలు	32-00	37-50
మూడు 10 కి. గ్రా	18-50	18-62
పెద్ద కందిపప్పు	59-00	61-00
చిన్న కందిపప్పు	51-00	52-00
మినప పప్పు	90-00	94-00
పెసర పప్పు	69-00	70-00
శెనగ పప్పు	50-00	54-00
[illegible] శెనగ పప్పు	56-00	57-00
తుంగ పప్పు కొ.	45-00	46-00
[illegible] కొ.	65-00	72-00
ఇలాచికాయ	65-00	—

దెబ్బడి భూమయ్య నారాయణ
పెండి బంగారం నగల వర్తకులు
నిడదవోలు బజార్
ఫోన్ 5260

[illegible] బంగారు	122-60
[illegible] మార్కు బిళ్లలు	122-75
[illegible] లో	223 00
[illegible] 10 గ్రాములు	2-26
[illegible]	95-00

బొంబాయి మార్కెట్

బొంబాయి. ఏప్రిల్ 14

[illegible] :	
[illegible] రెడి	221-35
[illegible]	220-70
[illegible] రెడి	121-25
[illegible]	121-35
[illegible]	97-00
మూనెగింజల [వాయిదా]	
[illegible] (జూన్)	166-50
వేరు శెనగ (ఎ)	223-25
[illegible] (జూన్)	37-37
[illegible] గింజలు (ఎ)	103-50
మూనె గింజలు [రెడి]	
వేరు శెనగ పెద్దవి	45-75
.. (నిజాం)	46-50
కోరమాండల్	47-75
అవిశె (పెద్దవి)	36-75
.. (చిన్నవి)	35-25
ఆముదాలు (మధ్యాసు)	33-50
పెద్దవి)	32-37
వేరు శెనగనూనె రెడి	19-10
అవిశెనూనె రెడి	16-10
ఆముదం మొదటి	15-10
.. రెండవ రకం	14-75
కొబ్బరి నూనె	24-62
మిరియాలు	164-00
పాదరసం	2175
కర్పూరం (రెడి)	17-50
లవంగాలు	315-00
రాగిముక్క	520-00
సీసం	135-00

గుంటూరు లయన్స్ క్లబ్ కార్యవర్గం ఎన్నికలు

గుంటూరు ఏప్రిల్ 14

62-63 సంవత్సరానికి ఈ క్రింది సభ్యులతో లయన్స్ క్లబ్ కార్యనిర్వాహక వర్గ మేర్పడినది

అధ్యక్షులు :- శ్రీ కె. ముత్తుస్వామి
ఇంతకు ముందున్న అధ్యక్షులు : శ్రీ కె. రామకృష్ణమూర్తి. మొదటి ఉపాధ్యక్షులు : శ్రీ ఎం. రంగశాయి
రెండవ ఉపాధ్యక్షులు : డాక్టర్ కె. వి. కృష్ణరావు. మూడవ ఉపాధ్యక్షులు : శ్రీ ఎం. ప్రహ్లాద సుదర్శనం కార్యదర్శి శ్రీ ఎస్ ఎస్. ఆర్ సంతులు
సంయుక్త కార్యదర్శి : శ్రీ డి. రజనీకాంతరావు కోశాధికారి : శ్రీ సి. వి. ఎల్. నరసింహారావు. లయన్ టేమర్ : డాక్టర్ జి. జనార్దనరావు లయన్ ట్విస్టర్ : శ్రీ పి. వెంకటేశ్వర్లు
టైల్ ట్విస్టర్లు : శ్రీయుతులు సి సుదర్శనరావు వాసుదేవ భువాల్క, ఒ. కె. వరదారావు, పి. యస్. కృష్ణమూర్తి గారలు. (స్వ. వి.)

గుంటూరుజిల్లా రెవెన్యూ సిబ్బంది ఆటల పోటీలు

గుంటూరు, ఏప్రిల్ 14

గుంటూరుజిల్లా రెవెన్యూ స్పోర్ట్స్ పోలీసుగ్రౌండ్సులో యిటీవల జరిగింది. జిల్లాలోని ఆరు యూనిట్లవారు వివిధ ఆటలలో పాల్గొన్నారు. ఛాంపియన్ షిప్ రోలింగ్ కప్పును హుజూర్ యూనిట్ వారు సంపాదించారు.

బాయింటు కలెక్టర్ శ్రీ యస్. నారాయణస్వామి స్వాగత వచనాలు చదివారు. స్థానిక శాసనమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పంపిన శుభాకాంక్షలను ఆయన చదివారు.

నేషనల్ సేవింగ్సు పథకం విషయంలో చేసిన కృషికిగాను శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్యగారికి కేంద్రఆర్థికమంత్రి పంపిన ప్రశంసా పూర్వక లేకను జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణ్ కుమార్ చదివారు. శ్రావణ్ కుమార్ బహుమతి ప్రదానం గావించారు.

బాన్స్‌వాడ సమితి

బాన్స్‌వాడా ఏప్రిల్ 14

బాన్స్‌వాడా పంచాయతి సమితి సమావేశంలో శ్రీ నీలకంఠ నారాయణ ఉపాధ్యక్షులుగా యిటీవల పక్షగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ కె నారాయణమూర్తి. రాజా రత్నమ్మ సమితి సభ్యులుగా చేర్చుకోడానికి ఎన్నుకోబడ్డారు.

కేరళలో మిశ్రమ మంత్రివర్గ నిర్వహణ

పరిశీలనకై పి. యస్ పి. ఉపసంఘం నియామకం

లక్నో. ఏప్రిల్ 14

కేరళలో మిశ్రమ మంత్రివర్గ నిర్వహణను. పార్టీ లక్ష్యాల సాధనలో దాని వల్ల కలిగేవలితాలను పరిశీలించేమిత్తం ప్రజాసోషలిస్టుపార్టీ ముగ్గురు సభ్యులతో కమిటీని నియమించినది.

శ్రీయుతులు యస్. యమ్ జోషి యస్ యన్. ద్వివేది శ్రీ చంద్రశేఖర్ కమిటీలో సభ్యులు కమిటీ త్వరలో కేరళ రాష్ట్రానికి వెడుతుంది.

స్థానిక సంస్థలో పనిచేసే ఉద్యోగుల తబాదిలాలు

కారణాలు విచారించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నెల్లూరుజిల్లా స్వతంత్ర పార్టీ తీర్మానం

నెల్లూరు ఏప్రిల్ 14

నెల్లూరు జిల్లా సంతంత్రపార్టీ కార్యవర్గసమావేశము శ్రీ వాకాటి కల్యాణ సుందరం అధ్యక్షతన ఈనెల 12 వతేదిన పార్టీ కార్యాలయంలో జరిగినది జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ పెల్లేటి వెంకట కృష్ణా రెడ్డి కౌన్సిల్ సభ్యుడు శాలూరా. పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రత్యేకాహ్వానితులు ఎన్నికలలో పోటీ జేసిన పార్టీ అభర్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. స్వల్పవ్యవధిలో స్వతంత్ర పార్టీ దేశంమొత్తంమీద రెండవ పక్షముగా శాసనసభలో ప్రతిపక్షముగా ఏర్పడ గలిగినందుకు తృప్తిని వ్యక్తపరిస్తూ ఈ జిల్లాలో ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు ఒకరుకూడా గెలువక పోవడం విచారకరమైనప్పటికీ కాంగ్రెసుకు బలమైన పోటీగా నిలవగలిగినందుకు సహకరించిన ప్రజలను కార్యకర్తలను నెల్లూరు జిల్లా స్వతంత్ర పార్టీ తరపున అభినందిస్తూ ఈ సమావేశం తీర్మానించింది గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీవారు ప్రజాస్వామ్య సూత్రములకు వ్యతిరేకముగా ప్రభుత్వ యంత్రాంగమును అధికారమునుదుర్వినియోగము చేయుట యేగాకధనరాసులు క్రుమ్మరించి త్రాగుడుడు ప్రోత్సహించి దౌర్జన్యములు ప్రాగించి అవినీతి అక్రమచర్యలు జరిపించి దొంగటట్లు సంపాయించి అధికారమును నేపట్టినట్లు ఆరోపిస్తూ ప్రజాస్వామ్యమును రక్షించుటకు ప్రజలతో ఆత్మ విశ్వాసము కలిగించుట క్షమమైన న్యాయవిచారణ జరిపించుటకు ఒక హైకోర్టు న్యాయమూర్తిని నియమించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం ఆమోదించారు.

సానిక సంస్థల ఎన్నికలు

గ్రామ పంచాయితీ పంచాయితీ సమితి కోఆపరేటివ్ సొసైటీల ఎన్నికలలో ప్రభుత్వ దమన నీతిని అక్రమాలను ఎదిరించుటకు స్వతంత్రపార్టీ పోరాటము సాగించనున్నదని ప్రజాస్వామ్యవాదులైన రాజకీయ నాయకుల ప్రజలు స్వతంత్రపార్టీలో సహకరించవలయునని స్థానిక సంస్థలలో పనిచేసే ఉద్యోగులు జాబితాలు జిల్లా పరిషత్తులోను పంచాయతీ సమితులలోను పలిచేయు ఉపాధ్యాయులను తదితర ఉద్యోగులను సంవత్సర మధ్యకాలములో ఎన్నికల ముందుగాను ఎన్నికల తర్వాతమ స్థానిక కాంగ్రెసువాదులు వ్యక్తిగత స్వర్థల ప్రోత్సాహ కారణముగా రాజకీయ ప్రయోజనముల దృష్ట్యా ట్రాన్సఫర్లుచేయుట అక్రమచర్యఅనీయ విద్యార్థులవిద్యకు భంగకరము కలిగించినదని అన్యాయమునకు గురియైన ఉపాధ్యాయుల ఇతర ఉద్యోగుల ట్రాన్సఫర్లకు కారణము లేమిటో ప్రభుత్వం విచారించాలని వారుకోరారు స్వతంత్ర పార్టీని బలపరచండి.

బొంబాయిలో యిటీవల జరిగిన స్వతంత్ర పార్టీ అభ్యర్థుల సమావేశంలో పార్టీ వ్యవస్థాపకులు శ్రీ రాజాజీ ప్రవేశపెట్టిన షట్సూత్ర (ఆరు సూత్రము) కార్యక్రమములనుపూర్తిగా బలపరుస్తూ జిల్లాలోని ప్రజలుపార్టీపాలసీని కార్యక్రమాన్ని హృదయ పూర్వకంగా బలపరచవలసి నదిగా కోరుతూ తీర్మానించడ మైనది.

పొన్నాడ భాస్కరంగారి 79 వ జన్మదినోత్సవం

రాజమండ్రి, ఏప్రిల్ 14

సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు- అర్యాపురం సహకార అర్బన్ బ్యాంకు అధ్యక్షులూ అయిన రాజవైద్య శ్రీ పొన్నాడ భాస్కరంగారి 79 వ జన్మదినోత్సవం ఈనెల 11 తేదీన వారి భవనంలో. వేదోక్త పూజలతో జరిగినది వారి కొడుకులు శ్రీ గోపాలస్వామి. శ్రీ వెంకటాద్రిగారలూ- పుత్రుడు శ్రీ రమణారావు (అడ్వకేటు). సోదర పుత్రుడు డాక్టర్ వెంకటేశ్వరరావు (అసిస్టెంటు జిల్లా వైద్య శాఖాధికారి) ప్రభృతులు ఆహ్వానితులకు స్వాగతమిచ్చారు నగరంలోని ప్రముఖులూ- సహకారసంస్థల పెద్దలూ- వర్తకులూ పలువురు స్వయంగా హాజరై తమశుభ సందేశాల నిచ్చారు. ఫండితులాశీర్వదించారు. (స్వ. వి.)

ఊటీ చర్చలకు రాష్ట్ర ప్రతినిధుల పయనం

కృష్ణా, గోదావరి జలాల పంపిణీ సమస్యకై రేపే తుది చర్చలు ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

కృష్ణా గోదావరి నదీజలాల పంపకం విషయం ఈ నెల 16 వ తేదీ ఊటీలో గుల్జాతి కమీషన్‌తో జరుగనున్న తుది చర్చలలో కడు సమర్థులైన యిరిజనీర్ల బృందం ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నది,

ఆంధ్ర మైసూర్. మహారాష్ట్ర, ఒరిస్సా మదరాస్ మధ్యప్రదేశ్ ప్రభుత్వాల ప్రతినిధులను గుల్జాతీ కమీషన్ ఈ చర్చలలో పాల్గొనుటకు ఆహ్వానించింది.

పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి నాయకత్వం వహించే ఆంధ్రప్రదేశ్ ప్రతినిధుల బృందంలో పరిశుద్ధత్వమునకు నీటిపారుదల విషయాల సలహాదారు లిద్దరు చీఫ్ యింజనీర్లు ఉంటారు

పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి శ్రీ యస్. ఏ. ఖాదిర్, నీటిపారుదల సలహాదారు శ్రీ యల్. వెంకటకృష్ణ అయ్యర్ పరిశ్రమలు రేపు ఊటీకి బయల్దేరు తున్నారు.

చీఫ్ యింజనీర్లు శ్రీ యస్. వి వెంకట రామన్. శ్రీ జి. ఏ. నరసింహారావు పరిశుద్ధతులు యింతకు పూర్వమే ఊటీ వెళ్ళారు.

సంతాప సందేశాలు

(1 వ పేజి తరువాయి)

రయ్య మరణంపై విచారం ప్రకటించారు.

కె.సి. రెడ్డి సంతాపం

కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ కె.సి. రెడ్డి డాక్టర్ విశ్వేశ్వరయ్య మరణం దేశానికి గొప్ప విషాద సంఘటనగా పేర్కొన్నారు

గొప్ప దేశ భక్తుడుగా, పరిపాలనా దక్షుడుగా డాక్టర్ విశ్వేశ్వరయ్య జీవితాంతం వరకు జాతి సేవలో నిమగ్నులైనారని శ్రీ రెడ్డి జోహార్లు అర్పించారు.

శ్రీ రాజాజీ సందేశం

మైసూరు ప్రజల ప్రేమాభిమానాలను చూరగొన్న ఒక ప్రముఖ భారతీయుడు, దేశసేవకు తన జీవితమంతా అంకితం చేసిన త్యాగశాలి జాతీయ దృక్పథం కలిగిన వ్యక్తి సుదీర్ఘంగా నిరంతర కృషి సల్పి పరమ పదించారు ఇలాంటి ప్రముఖవ్యక్తి మరణంవలన, ప్రత్యేక కారణాలేమీ లేకుండా నన్ను ప్రేమించే మరొక ప్రముఖ మిత్రుణ్ణి నేను కోల్పోయాను. విశ్వేశ్వరయ్య సంస్మరణార్థం ఏవని చేయకుండా మైసూర్ రాష్ట్రంలో నేటి వటిష్టపరిపాలనే మైసూర్‌కు చెందిన భారతీయ మహాపురుషుణ్ణి మనకు చిరకాలం గుర్తు చేస్తుందని అన్నారు.

నగర కార్పొరేషన్ సంతాపం

హైదరాబాద్ నగర మున్సిపల్ కార్పొరేషన్ నిర్మాణాల ప్రత్యేక సంఘం నేడు సమావేశమై శ్రీ విశ్వేశ్వరయ్య మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించినది,

కన్నడ మైత్రి సంఘ అధ్యక్షుని సంతాపం

హైదరాబాదు, ఏప్రిల్ 14

డా॥ విశ్వేశ్వరయ్య మరణవార్త రేడియోలో విన్నంతనే జంట నగరాలలో విషాదచ్ఛాయలు అలముకొన్నాయి.

మృతి చెందిన ప్రముఖ ఇంజనీరు, పారిశ్రామిక వేత్త పట్ల గౌరవ సూచకంగా నగరంలో కొన్ని వాణిజ్య సంస్థలు కొంత సేపు పని మానేశాయి.

సికిందరాబాదు కన్నడ మైత్రి సంఘం అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. సత్యనారాయణ డా॥ విశ్వేశ్వరయ్య మరణం పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు.

సుప్రసిద్ధ ఇంజనీరుగా యావత్తు దేశానికి, ప్రత్యేకించి మైసూరు రాష్ట్రానికి డా॥ విశ్వేశ్వరయ్య సేవలను ప్రస్తుతించి అన్ని ముఖ్య ప్రదేశాలలో ఆయనకు స్మారక చిహ్నాలు నెలకొల్పవలసిందిగా శ్రీ సత్యనారాయణ సూచించారు. (స్వ. వి.)

బ్రిగేడియర్ పి. ఆర్. కుమార్

పూనాలోని "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యింజనీర్స్" అధ్యక్షుడు బ్రిగేడియర్ పి. ఆర్. కుమార్ కీర్తిశేషుడు డా॥ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు జోహార్లర్పిస్తూ దిగువ సందేశాన్ని పంపారు.

రాజనీతిజ్ఞుడు. పరిపాలనాదక్షుడు ప్రముఖ ఇంజనీరును మేము మార్గదర్శకులుగా భావించేవారం.

మాకువారు చాలా ఆదర్శంగా ఉండేవారు ప్రత్యేకంగా దేశం పారిశ్రామికాభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో పరిపాలకులు సాంకేతిక శాస్త్రజ్ఞులు కలిసికట్టుగా పనిచేయాలి అందులో ఎక్కువలో ఎక్కువ జాగ్రత్తలను సాంకేతిక శాస్త్రజ్ఞులు నిర్వహించి బృహత్తర ప్రాజెక్టులను రుపొందించవలసిన ఈతరుణంలో డాక్టర్ విశ్వేశ్వరయ్య అస్తమయం దేశానికి తీరనినష్టం చేకూరుస్తుందని అన్నారు.

శ్రీ విశ్వేశ్వరయ్య

(1 వ పేజి తరువాయి)

నాటినుంచీ వారు ప్రావకపదార్థాన్నే ఆహారంగా స్వీకరిస్తున్నారు.

నగరం వివిధ ప్రాంతాలలో భౌతిక కాయాన్ని ఊరేగింపుగా కొనివెళ్లారు. సాయంత్రం నాలుగు గంటలకు ఆయన నివాసంనుంచి ఈ ఊరేగింపు బయలు దేరింది.

జీవిత సంగ్రహం

డా॥ విశ్వేశ్వరయ్య కోలారు జిల్లా ముద్దేనహల్లి అనే గ్రామంలో 1861 సెప్టెంబరు ఒకటవ తేదీన సాంప్రదాయ సిద్ధమైన కుటుంబంలో జన్మించారు. వీరి ప్రారంభవిద్య చిక్‌బలాపూరులో జరిగింది. వీరు చదువుకునే రోజుల్లో మొదటినుంచి కష్టపడి పనిచేయడం, నియమం ప్రకారం పనులను నిర్వర్తించడంలో పేరుసంపాదించుకున్నారు వీరి జీవితం సక్రమ సవ్యమార్గాలలో వుండేటట్లు వారి తల్లి తీసుకున్న శ్రద్ధ ప్రశంసనీయం. శ్రీ విశ్వేశ్వరయ్య పదిహేడవ సంవత్సరంలోనే వారి తండ్రి మరణించారు. తండ్రిగారు మంచి విజ్ఞానవేత్త.

అంత 1875 సంవత్సరంలో వీరు బెంగుళూరుకు మకాంమార్చి. అక్కడ చదువు సాగించి. 1881 లో వీరు పట్టభద్రులయ్యారు.

సెంట్రల్ కాలేజీ అవాటి ప్రధానాచార్యులు శ్రీ చార్లెస్ వాటర్సు శ్రీ విశ్వేశ్వరయ్య వసులోని శ్రద్ధాభక్తులకు, విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చడంలోని సుగుణాలకు మెచ్చుకొని. తన వెల్ స్టర్సు డిక్షనరిని వీరికి బహూకరించారు నేటి వరకూ ఆ పుస్తకం వారి బల్లమీద వుంటూనే వచ్చింది.

అప్పటి మైసూరు దివాను శ్రీ రంగాచార్యులు విశ్వేశ్వరయ్యగారి ప్రతిభా విశేషాలను గుర్తించి, ఉచిత వేతనంమీద ప్రత్యేక చదువుకై వీర్ని పూనా పంపారు. వీరు పూనా సైన్సు కాలేజీలో ప్రవేశించి, 1888 సంవత్సరంలో బొంబాయి ప్రెసిడెన్సీ మొత్తంమీద ప్రథమంగా ఇంజనీరింగు పరీక్షలో వుత్తీర్ణులయ్యారు. తర్వాత వీరు బొంబాయి ప్రభుత్వపు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటులో సహాయ ఇంజనీరుగా ప్రవేశించి, 1908 సంవత్సరంలో సూపరింటెండెంటు ఇంజనీరుగా రిటైరయ్యారు.

శ్రీ విశ్వేశ్వరయ్య బొంబాయిలో పనిచేసిన యిరవై నాలుగు సంవత్సరాలలో ఇంజనీరింగు శాఖలో వీరు చూపిన ప్రతిభ అసమానమైనది. నీటి పారుదలలో బ్లాకు విధానం బొంబాయిలో ప్రారంభించారు. వీరి అసమాన మేధా సంపన్నతచే మైసూరులో మారికనివి విధానాన్ని ప్రవేశ పెట్టారు. వాటి వలన కొత్త భూములు చాలా సారవంతంగా చేయబడ్డాయి. 1908 సంవత్సరంలో వీరి ప్రతిభను ఇరిగేషన్ కమిషను వారు ఎంతో ప్రశంసించారు

వీరు నీటిపారుదల ఇంజనీరింగు, పరిశుభ్రత విధానాలలో చేసిన కృషిని గమనించి ఈ డెన్ మున్నగు యితర దేశాల నుండి కూడా వీరి అమూల్య సలహాలను పొందుతుండేవారు. 1893లో సింధుదేశంలోనిసుక్కూరుకు డ్రెయినేజి పథకాన్ని అమలు పరచడానికి వీర్ని ఆహ్వానించారు.

వీరు "నీటి పారుదల యొక్కబ్లాకు పద్ధతి"ని గూర్చి ఒక పథకాన్ని స్టాట్ మాన్ క్రిఫ్ కమిషను వారికి 1901 సంవత్సరంలో అందచేసారు.

ఈ పథకంలోవున్న విశేషమేమిటంటే నీటి పారుదల అపద్ధతిలో జరుగుతే ప్రతిగ్రామానికి నీటిపరఫరా జరగడం. ఎక్కువ గ్రామాలకు నీటి సప్లైఅవడం. అందువలన నీరు సద్వినియోగమై గ్రామాలన్నీ సస్యశ్యామల మవడమే దీనిలోని విశిష్టత.

వీరు ఆటోమేటిక్ స్లూయిస్ గేట్సు కనిపెట్టారు. వీటిని మొట్టమొదటగా పూనా సరస్సులో ప్రవేశపెట్టారు.

1891 సంవత్సరంలో హైదరాబాద్ క్లబ్బు ప్రధానమే న్యాయాధిపతి. మరి కొందరి సహకారంతో ప్రారంభించారు.

వీరు పూనాలో ఉన్న పదిహేను సంవత్సరాల కాలంలోనే మహాదేవ్ గోవింద రెనడే, గోపాలకృష్ణగోఖ్లే, బాలగంగాధర తిలక్ మున్నగు ప్రముఖ రాజకీయ వేత్తలు ప్రముఖులతో సన్నిహిత సంబంధం ఏర్పడింది.

డాక్టరు విశ్వేశ్వరావునకు 1955లో 'భారతరత్న'ని బిరుదు ప్రదానంచేసి ప్రభుత్వం ఆయనను సన్మానించినది, ఆర్థిక, నీటివనర్లు విద్యారంగాలలో వివిధ కమిటీలకు అధ్యక్ష పదవులను ఆయన అలంకరించారు.

"అప్పగాపీయం"

(8వ పేజీ తరువాయి)

సామ్ము చేసుకొనడానికి యిష్టంలేక మరోవైపే సొంతభాషాలో జమ్రాపేసుకొనుండును. "అక్షరలక్షలు పోయినాయేమన్నా చెల్లిస్తారు లేదా ప్రతికాధిపతులు అందాకా వారికి అర్చేసుకొనడానికి అరువియ్యి. ఎంతలాభం వచ్చినా నువ్వే తీసుకో నా కందులో నాటా వద్దులే పదిరూపాయలివ్వకపోతేమానె, కనీసంవద్యానికిఅర్థరూపాయి కొప్పున వెరసి రూ 4 50 లు, అక్షరాలా నాలుగు రూపాయల, ఏబది నయాపైసలు యిచ్చుకొని, యీ పద్యాలు అచ్చుకొని అచ్చేయించుకో సిరిపిల్లలే నా పేరొద్దు ఈ పద్యాలకి అయిదియాలు అప్పిచ్చిన శ్రీయుతులు పోతన బట్టెన. వేమన వగైరా కవి వరులకి మరియు నన్ను (పాఠకు)లోకానికి పరిచయం చేసిన ము. రెం ఋ(ను)ణగారికి బహుఋణగ్రస్థుడను. వారికి నా కృతజ్ఞత.....అయిదిచ్చావా? సర్లె చిల్లర్లెదుగానీ యీ మారు కన్పించినపుడు మిగతాకి లెక్కచూసుకుందాం. వస్తా టా టా అప్పారావు పరానుగా మారి కన్ను మూసి తెరచేంతలో మాయమైపోయాడు. ఏదో అందామని తెరచినా మాటలు నోట్లోనే వుండిపోయాయి.

ఇంకా అప్పులు చేయడం గురించి వివరాలు తెలుసుకొన గోరినవారు అప్పారావు చిరునామాకి పేరుగావ్రాసి కనుకోవచ్చు అప్పారావు హైద్రాబాద్ ఆ. ప్ర. అని వ్రాస్తే అప్పారావుకి చేరిపోతుందట తిన్నగా. ఎందుకంటే అప్పారావు రోజుకో మారు. తప్పకుండా డెడ్ లెటర్ ఆఫీసుకు హాజరవుతు వుంటాడు అక్కడే వాడికి ఉచితంగా తేనీరుపోయించే మిత్రసత్తముడు ఒకడున్నాడు. అందుచేత మీదువ్రాసే ఉత్తరం తప్పకుండా అందుతుంది. అప్పారావిచ్చే అన్ని సలహాలూ ఫ్రీ. ఒక్కవుపటి అప్పిచ్చినా సంతృప్తిపడి లజాతొంభై సలహాలు తక్షణం పరఫరాచేస్తాడు. అయితే అప్పివ్వకపోతేనూ- అప్పిచ్చి మళ్లీ వాపసిమ్మంటేనూమాత్రం తన అమూల్యమైన (యీ మాట రెండువిధాలా రైటే.) సలహాలివ్వబోడు మరచిపోకండి ఆ మాట. అప్పులు నాట్ టాన్స్‌ఫర్ బిల్ అని గమనించప్రార్థన ఈ విషయంలో అప్పారావు నన్ వేటాగ్రాఫిక్ నిబంధనను ఖచ్చితంగా పాటిస్తాడు.

మీరు నమ్మండి, నమ్మకపొండి ఒకమాట రెండో కొంపె కిష్టయ్య (ఆకాశరామన్న అనుకున్నా సరే) ఫలానా అప్పులఅప్పారావు గారికని వట్టి పేర్రాసి పోస్టుచేసాట్ట ఆశ్చర్యమేమిటంటేఅప్పారావుకది అందిట పోస్టులువారికి జేజేలు చెప్పండి. అప్పారావునిగూర్చి చెప్పకునే అప్పులో పాఖ్యానమంజరిలో యిదొక మచ్చుతునక. ప్రెమ్మినిస్టర్ శ్రీ నెహ్రూ న్యూఢిల్లీ అని వ్రాస్తే ఉత్తరాలెంత. జాగ్రత్తగా చేరుకుంటాయో. అంతజాగ్రత్తగానే [అప్పులవలనకలిగిన] శ్రీ అప్పారావు హైద్రాబాదుఅంటే చేరిపోతాయి. ఇందులో సందేహంలేదు ఒకమారు ప్రయత్నించి చూడండి తృణమో, ఫణమో ఎం. ఓ. కూడా పంపండి. లేపోతే రిఫైరాదు,

ఫిన్లాండ్‌లో మంత్రివర్గ ప్రతిష్టంభన పరిష్కారం

హెల్సింకీ, ఏప్రిల్ 14

డాక్టర్ అహితీ కార్జలామెనన్ నిన్న ఇక్కడ నూతన మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయటంతో ఫిన్లాండ్ దేశాలలో గత 44 రోజులుగా నెలకొన్న రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారమైనది.

గత మార్చి. 1వ తేదీన కెకొనెన్ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి ఈ దేశంలో మంత్రి వర్గమే లేదు

లండన్. ఏప్రిల్ 14

మద్రాసు రాష్ట్రంలోని నెల్లూరు వైద్యకళాశాల. ఆస్పత్రికి విరాళాలను బ్రిటన్ లోని నెల్లూరు మిత్ర సంఘం సంతరించుతున్నది. రెండు సభలూ, ఒక పాఠకి చేరి. నిరాశాలను సేకరించేందుకు వచ్చే రెండు నెలల్లో జరుగనున్నది.

నూరేళ్ళ ఉద్యోగిని

లండన్, ఏప్రిల్ 14

ప్రస్తుతం కెంట్ లోని ఒర్పింగ్ టన్ లో నివసిస్తున్న మిస్ మేరీ హార్డింగ్ గత మార్చి మాసంలో తనమూరో పుట్టిన రోజు జరుపుకున్నది. ఈమె పోస్టాఫీస్ సేవింగ్స్ బ్యాంక్ నుంచి 1907 లో అనారోగ్యం కారణంగా పెన్షను పుచ్చుకొని పని విరమణ చేసింది. ఈమెకు రాణి తంతిద్వారా శుభాకాంక్షలు పంపింది.

నగరంలో నేడు

సాయంత్రం గం. 6-30 ని॥ లకు ముషీరాబాద్‌లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కి॥ శే॥ వెంకటరామయ్య సంతాప సభ జరుగుతుంది.

శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత వహిస్తారు

సికింద్రాబాద్ రావూసాహేబ్ శ్రీ బూర్గుమహాదేవ్ హాలులో సాయత్రం గం॥ 5-30 ని॥లకు మహాభాగవత మహోత్సవం జరుగుతుంది.

చిన్నపిల్లల ప్రశ్నోత్తరాలు

1. ఏ అండమును పల్లఅండమని ఏలుతుకు ?
2. ఏ చుట్టలరిక మిళాయిలు రుచికరంగా ఉంటాయి ?

[illegible]

వైజామ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైదరాబాదు (ఎ.పి.)

MSX.1346 TC



సింసన్ వారి

పీల్

బారోస్

పీలింగ్ సమస్య లన్నిటిని పరిష్కరిస్తాయి







Simpson & Co. Ltd
MADRAS

పంపిణీదారులు :
ఉడక మండలం - బెంగుళూరు
తిరుచిరపల్లి - సికింద్రాబాద్ (ద.)

గురువారం ఏప్రిల్ 19 న మ్యాట్నీతో విడుదల

బి. ఏ. ఎస్. ప్రొడక్షన్స్‌వారి

* భీష్మ *

నిర్మాత, దర్శకుడు
బి ఏ సుబ్బారావు

సంగీతం
ఎస్ రాజేశ్వరరావు

ఎస్. టి. రామారావు గుమ్మడి రేలంగి, కాంతారావు, సి ఎస్. ఆర్, హరినాథ్, అంజలి, జి. వరలక్ష్మి సూర్యకాంతం, రేవతి, ధూళిపాటి, డా. ప్రభాకర రెడ్డి, నాగభూషణం, లంకసత్యం, జగ్గారావు, ఎ. వి. సుబ్బారావు, (సీనియర్ అండ్ జూనియర్).

అశోక్ హైదరాబాద్ | మనోహర్ సికిందరాబాద్ | మార్కండేయ వరంగల్

రోజు 3 ఆటలు 2-30, 6-00, 9-30

—సూపర్ రిలీజ్—

ఆనందవాహినిలో ఓలలాడించే అద్భుతచిత్రం అతిత్వరలో విడుదల

★

బాబూ మూవీస్ వారి

మంచి మనసులు

నిర్మాత : సి. సుందరం దర్శకుడు ; ఆదుర్తి సుబ్బారావు

నాగేశ్వరరావు సావిత్రి ఎస్ వి రంగారావు జానకి
వాసంతి, రమణారెడ్డి. నాగభూషణం.

కమల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికిందరాబాద్ | శ్రీనివాస్ వరంగల్ | పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్

—: శ్రీ ఫిల్మ్స్ విడుదల :—

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastri.